# విషయసూచిక


| | | |
|---|---|---|
| జీవనమంతయు... | ఛీఫ్ ఎడిటర్ | 3 |
| విలియంకేరి... | ఆండ్రూస్ దావల, గుంటూరు | 4 |
| సువార్తికుడిగా జాన్‌దేవిడ్ | అరుణ్‌కుమార్ కె. మహంతి, సి.హెచ్.పేట | 7 |
| సాక్ష్యము | బంధం పద్మజ రాణి, కనిగిరి | 9 |
| యోగ్యురాలు | శ్రీమతి డి. పరిశుద్ధం, ఒంగోలు | 11 |
| వేదముల సాక్ష్యము | వి.జె. పట్నాయక్, జాయింట్ డైరెక్టర్, అగ్రికల్చర్ (రిటైర్డ్) | 13 |
| కొడవటికంటి రచనలు | డెస్క్ | 14 |
| నవంబరు నెల ప్రశ్నలు | శ్రీ పంతగాని గ్రేషియస్ , ఏలూరు | 15 |
| విశ్వాసమే... | కొడవటికంటి | 16 |
| మలాకి | కొడవటికంటి | 20 |
| బేర్ హాస్పటల్ - శతాబ్ధి ఉత్సవాలు | డా॥ చిక్కాల నతానియల్ ఫ్రెడరిక్ ,చీరాల | 21 |
| అతిపెద్ద ధాన్యపు గింజ | లియోటాల్‌స్టాయ్ | 24 |
| గిన్నీస్ బుక్ - సాక్ష్యము | కుమారి మల్లెల శిరీష, బాపట్ల | 25 |
| సాక్ష్యము | యస్.ఎ.టి.ఆర్ ప్రసాద్, ఒంగోలు | 26 |
| యేసుప్రభువు మా ఇంటికొచ్చారు | గుండాబత్తిని | 27 |
| యేసుకథ | కొడవటికంటి | 29 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 31 |



**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ - 51, డోర్ నెం.54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లౌపేట, ఒంగోలు-523 001

9866716506


**సంవత్సర కానుక : రూ. 200/**

ఆన్‌లైన్ అకౌంట్ నెం. : **10957294362**

బ్రాంచి నెం. : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అకౌంట్ హోల్డర్ : కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి, క్లౌపేట, ఒంగోలు

సెల్ : 9866 716 506

# HANNA KRUPA®

## Christian Devotional Monthly Magazine


సంపుటి : 13 సంచిక : 5/2012


**ప్రభువగు యెహోవాయే నాకు బలము**

THE NATIONAL CHURCH OF INDIA 1958


క్రమ సంఖ్య : 149



Editor :
**Rev. Nathaniel R.Kodavatikanti** B.Th., M.A., M.Phil
Gen Secretary, UCLI.Ongole

Hon. Editor :
**Rev. K. Vijaya Chandra**
Hannahkrupa Memorial Church, Bangalore

Hon. Advisor :
**Sri. Yadavalli Prasada Rao**
Pay & Accounts Officer, Hyderabad

Patrons :
**Dr. Y.S. Purushotham Reddy**
Spdt, Sri Rajareddy Hospital, Pulivendula

**Sri. M.Shalem Vikranth Vardhan**
Director, Good News Messengers, Guntur

**Dr. Pikkili Hussenaiah**
Sri Parvathi Nursing Home, Besthavaripeta

**Smt. Mahasamudram (Katta) Nageswari Bhaskar, M.Sc., H.Sc., Hyd.**

**Smt. K. Victoria Rukmini,** B.A., B.Sc, B.Ed.
Rtd.H.M., Markapuram

**Dr. Z.C. Devadanam,** Former Treasurer
National Council of Churches in India, Kurnool

**Office Incharge :** K. Vani Jessi

# జీవనమంతయు...



దేవునికి సుధీర్ యొక్క డబ్బు అవసరం లేదు. ఆయనకు దేనితోను అవసరతలు ఉండవు. సుధీర్ ఆశీర్వదించబడాలంటే, అభివృద్ధి చెందాలంటే ముందు దశమభాగము తీయాలి. దేవుడు దీనిని ప్రాక్టికల్‌గా నిరూపించాడు.

నేను క్రొత్తగా ఉద్యోగంలో చేరేవారికి దశమభాగము యొక్క ఆశీర్వాదాలను గురించి చెబుతాను. అయితే ముందుగా ఒక నిర్ణయం తీసుకున్నాను. అదేమంటే నేను దశమభాగము తీయమనిన వాక్యము చెప్పిన మనుష్యుల వద్దనుండి ఏ విధమైన ధనసహాయాన్ని ఆశించను. వారిచ్చినా తీసుకోను. 'మీకిష్టమొచ్చిన సంఘములో ఇవ్వండి' అని చెబుతాను. నేను వారికి దశమభాగమును గురించి చెప్పినది అది దేవుని ఆజ్ఞ అయినందువలనను, ఇచ్చిన వ్యక్తి ఆశీర్వదించబడవలెనని చెబుతున్నాను. నా అసరములన్నీ, నా పోషణ అంతా ప్రభువు చూసుకొంటాడు, చూసుకుంటున్నాడు.

మొన్న ఇరవై నాల్గవ తారీఖు రాత్రి పదిగంటలకు నెల్లూరు శ్రీహరికోట షార్‌లో పనిచేస్తున్న రాజకుమార్ ఫోన్‌చేసి 'అంకుల్! మా ఇంటికి వచ్చి ప్రార్ధనచేసి వెళ్ళండి' అన్నాడు.

'రేపు నేను పిడుగురాళ్ళ దగ్గర **కరాళపాడులో** శనివారం ఉపవాస ప్రార్ధనకు వెళ్తున్నాను. తిరిగివచ్చిన తర్వాత వస్తాను' అని చెప్పాను.

అతను మరలా వెంటనే ఫోన్‌చేసి 'మీ అకౌంటులోకి రెండు వేలు పంపించాను' అన్నాడు.

రాత్రిపూట నా అకౌంటులోకి డబ్బు ఎలా వేస్తారో నాకు తెలియదు. తెల్లవారి నాలుగు గంటలకు రైలులో పిడుగురాళ్ళ వెళ్ళాను. అక్కడనుండి బస్‌లో **కారంపూడి, వినుకొండ** మీదుగా మార్కాపురం వచ్చి ప్రార్ధనపెట్టి రాత్రి ఒంటిగంటకు మార్కాపురం నుండి బస్‌లో నిలుచుని ప్రయాణం చేసి తెల్లవారుఝామున ఒంగోలు చేరాను.

రాజకుమార్ చెప్పిన విషయం గుర్తుకు వచ్చి నా కుమారుని బాంక్‌కి పంపించి ఎ.టి.యం.లో రెండువేల రూపాయలు తెమ్మన్నాను. నా కుమారుడు ఎ.టి.యం.లో పన్నెండు వేలు తీసుకొని వచ్చాడు. వెంటనే బ్యాంక్‌కి వెళ్ళి పదివేలు ఏ ఊరునుండి వచ్చాయో కనుక్కోమన్నాను. స్టేట్ బాంక్‌లోనివారు ఒకరికి ఇద్దరు కంప్యూటర్‌లో రెండు గంటలు ప్రయత్నం చేసి కనుక్కోలేకపోయారు. 'ఓపెన్ కావడంలేదు' అన్నారు. బాంక్ మేనేజరు దగ్గరకు వెళ్ళాను. 'ఆనందరావుగారి దగ్గరకు వెళ్ళండి. ఆయన ఓచర్లు చూసి చెబుతారు' అన్నాడు. ఆనందరావుగారు కంప్యూటర్‌లో చూసి 'త్రికోట కాంప్లెక్స్, హైదరాబాద్' అని చెప్పారు. నేను హైదరాబాద్ బాంక్‌లో పనిచేస్తున్న ఒంగోలు వాస్తవ్యులు సువర్ణరాజుగారికి ఫోన్‌చేసి ఆ పదివేల రూపాయలు 25న నా ఆన్‌లైన్ అకౌంటులో ఎవరు వేశారో కనుక్కోమన్నాను.

దైవభక్తి లాభసాధనమనుకొంటే మనకు శ్రమ కాని యేసు సహవాసము మన మనస్సుకు, శరీరానికి నెమ్మది కలిగిస్తాయి. డబ్బు సంపాదించాలని మనం మన మనస్సులో వేసుకొనే ప్రణాళికలకయ్యే సమయాన్ని బైబిల్ ధ్యానము కొరకు, ఆయన సేవకొరకు వాడితే ఆయన మన గిన్నె నిండిపోయేటట్లు చేస్తాడు.

1959లో మా నాయన ఓ తాటాకు చర్చిని కట్టి అక్కడ ఆరాధన ప్రారంభించాడు. నా తల్లిదండ్రులు ఇద్దరు వారి ఉద్యోగాలు వదిలి విశ్వాసముతో సేవ ప్రారంభించారు. మూడు సంవత్సరాలలో ముప్పయి మంది - అన్యజనాంగములో నుండి ప్రభువును విశ్వసించి ఆదివారం ఆరాధనకు వచ్చేవారు.

ఓ ఆదివారం మనోహరం అనే వాక్యోపదేశకుని మా తండ్రి ఆహ్వానించి వాక్యము చెప్పమన్నారు. వాక్యము అయిన తర్వాత చందా పట్టారు. కంజరను తిరగవేసి

**తరువాయి భాగం 6 వ పేజిలో**

# విలియం కేరి - మహనీయ జీవితం

19

రచన – ఆంద్రూస్ దావల

నిరుపేద కుటుంబంలో పుట్టి, చెప్పులు కుట్టుకుని జీవనం సాగించే ఒక సామాన్య వ్యక్తి, సముద్రాలు దాటివచ్చి, విదేశమైన భారతదేశంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఒక ఆధ్యాత్మిక విద్యాపీఠానికి, విశ్వ విద్యాలయానికి వ్యవస్థాపకుడు కావడం, ఆధునిక మిషనెరి ఉద్యమానికి ఆద్యుడు కావడం ఒక విశిష్ట చరిత్ర. ప్రపంచ చరిత్రలో ఒక వినూత్న అధ్యాయం. ప్రపంచంలోనే మిషనెరి ఉద్యమ స్వరూపానికి ఊపిరిపోశాడు. ఇంగ్లండులో మిషనెరి సొసైటీకి విత్తనం నాటాడు. మిషనెరీగా విదేశాలకు వెళ్ళడానికెవరూ ముందుకు రాకుంటె తానె సిద్ధమై వచ్చి, కుటుంబ సభ్యులందరికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకొని ఆధునిక మిషనెరీ వ్యవస్థకు ఆధ్యుడయ్యాడు. తనను విదేశాలలో ఉంచి తన ఖర్చులు, ఉద్యమ ఖర్చులు భరించే స్తోమత తనను పంపే బాప్టిస్ట్ మిషనెరి సొసైటికి లేదని తెలిసి కూడా కుటుంబ సమేతంగా బయలుదేరిన సాహసి. తనకంటూ ఉన్న ఏదో కొద్ది ధనం కూడా సముద్రం పాలైనా, రిక్తహస్తాలతో తీరం చేరుకున్నాడు. కుటుంబసభ్యుల కడుపులు నింపడమే గగనమయింది.

అయినా పరిచర్యకు ఆటంకాలు, అడ్డుగోడలు తొలగించుకుని సహనమే శక్తిగా, అంకితభవమే ఇంధనంగా ముందుకు సాగాడు. ఆయన మిషనెరి పరిచర్య అరుదైన ఉద్యమంగా యూరోపియన్లకు స్ఫూర్తిదాయకమైంది. మత వాగ్మయంలో ఆయన చేస్తున్న కృషి పశ్చిమదేశ ప్రజలకు సోదాహరణమైంది. ఇంగ్లండులో బాప్టిస్ట్ మిషనెరి సొసైటి స్ఫూర్తితో మరికొన్ని సొసైటీలు స్థాపించబడ్డాయి. కొందరు విశ్వాసుల ప్రోద్భలంతో 1795లో లండన్ మిషనెరి సొసైటి స్థాపించబడింది. భారతదేశంలోని తన మిషనెరి పరిచర్యకు ప్రతిస్పందించి ఎన్నో మిషనెరి సొసైటీలు విదేశాలకు మిషనెరీలను పంపారు. లండన్‌తో పాటు ఎడింబరో, గ్లాస్కో పట్టణాలలో మిషనెరి సంస్థలు పుట్టుకొచ్చాయి. విలియంకేరి ఉత్తరాలు చదివి ఉజ్జీవించబడిన రాబర్ట్ కాల్విన్ అనే వ్యక్తి తనకున్న సమస్త ఆస్థులనమ్మి మిషనెరి సేవకు సిద్ధమయ్యాడు. కేరి ఉద్యమ వార్తలు పత్రికలలో చదివిన కొందరు ఏకమై 1799లో సి.ఎం.యస్. సంస్థను స్థాపించారు. దాని ప్రథమ కార్యదర్శి థామస్ స్కాట్, విలియం కేరికి ఆప్తుడు. 1804లో క్రైస్తవ సాహిత్య సంస్థ వెలిసింది. 1808లో మెథడిక్ట్ మిషనెరి సంస్థ వెలుగు చూసింది. అనతికాలంలోనే ఆ సంస్థ సత్ఫలితాలను సాధించ గలిగింది.

భారతదేశంలో విలియం కేరి మిషనెరి పరిచర్య, యూరప్ దేశాలలో సంచనలం సృష్టించి, ఆయా దేశాల ప్రజలను మేల్కొలిపి చైతన్యవంతుల్ని చేసింది. 1797లో నెదర్లాండ్ దేశంలో స్వచ్ఛందంగా సేవచేస్తున్న యల్.యం.యస్.కు సహాయపడడానికి కొన్ని మిషనెరి సంస్థలు ముందు కొచ్చాయి. యూదుల మధ్య సువార్త పరిచర్యకు సరిక్రొత్త మిషనెరి సొసైటి సంసిద్ధత తెలియజేసింది. అమెరికాలో ఆదోనిరామ్ జడ్సన్ ఉద్యమానికి ఇంగ్లాండ్‌లోని మరికొన్ని సంస్థలు సహాయమందించాయి. 1792,1793 సంవత్స రాలలో ఎందరో మిషనెరీలు ఐరోపా నుండి విదేశాలకు తరలివెళ్ళారు. అదే మోతాదులో విశ్వాసులు కూడా విరాళాలందించారు.

ఆంద్రూఫుల్లర్, విలియంకేరి మనో సంతతయిన మిషనెరి ఉద్యమ ఉద్ధేశజ్వాల విజృంభించి దావానలంలా ప్రపంచం నలుచెరుగులా మంటలు రేపింది. యేసుక్రీస్తును నిజదేవునిగా ప్రజాసమూహానికి పరిచయం చేసే ఏ మత శాఖైనా కేరికి ప్రీతికరమే. మహమ్మదీయుల మధ్య సువార్త సేవ జరిగిస్తున్న ఆంగ్లికన్ మిషనెరి హెన్రీ మార్టిన్, స్కాట్‌లాండ్ సంఘానికి చెందిన అలెగ్జాండర్ దఫ్ మొదలైన ప్రపంచ ప్రఖ్యాత మిషనెరీలు విలియం కేరి అడుగుజాడలలో నడచిన ఆయన ఆప్తమిత్రులు. సువార్త విషయంలో కేరికి, తారతమ్య బేధం లేదు. అంతరశాఖల వివక్షత లేదు. ఏ విధంగానైనా, ఏ మిషతోనైనా యేసయ్య నామం ప్రకటింప బడాలి. "యేసయ్య నా దేవుడు, యేసయ్య నా రక్షకుడు" అంటూ లోకమంతా గొంతు చించుకొని అరవాలి. సమూహాలుగా కేకలెడుతూ ప్రభుపాద సన్నిధి వైపు

పయనించాలి, ప్రవహించాలి. సెరంపూర్ త్రయం, శాఖాబేధం లేకుండా, సమైక్యంగా నిలిచారు. సమిష్టిగా శ్రమించారు. అహర్నిశలు పరిశుద్ధాత్మ సంధించిన అగ్ని బాణాల్లా ప్రజల హృదయాల్లోకి దూసుకుపోయారు.

ఉత్తర భారతదేశం యావత్తు క్రీస్తు వైజయంతి క్రిందకు తెచ్చి క్రీస్తు యోధులై నిలిచేందుకు కేరి తన చివరి శ్వాస వరకూ పోరాడాడు. సెరంపూర్ కాలేజిలో చదివిన విద్యార్థులంతా దేశం నలుమూలల్లో స్థిరపడి సువార్త ధ్వజాలయ్యారు. 45 భారతీయ భాషల్లోకి అనువాదమైన బైబిలు, సువార్త భాగాలు, కరపత్రాలు సువార్తకు పదునైన నాలుకలయ్యాయి. కలకత్తా, దీనాజ్‌పూర్, ఢాకా, చిటగాంగ్, గయ, పాట్నా, కాశి, అలహాబాద్, ఢిల్లీ పట్టణాలు, సువార్త సేవలో ముఖ్యప్రదేశాలయ్యాయి. ఏ పనిలోనైనా విలియం కేరి జీతంలో అధికభాగం మిషనెరి సేవకే వెచ్చించ బడింది.

**విద్యావేత్తగా కేరి :** బెంగాలి భాష క్షుణ్ణంగా నేర్చుకుని, ఆ భాషలో ఉపన్యసించగల స్థాయికి కేరి ఎదిగాడు. తన వరకైతే సంతృప్తికరమే గాని తననువదించిన బైబిలు, ఇతర సువార్త సాహిత్యం చదివే దేశం – అజ్ఞానం, పేదరికం, మూఢనమ్మకాలతో పాటు, నిరక్ష్యరాస్యత, బెంగాలును పట్టి పీడిస్తున్న దుస్థితి. ఆ దినాల్లో గురుకుల విద్య సాగుతూనే ఉంది. ఆ విద్యాలయాలు కేవలం బ్రాహ్మణ కులాలకే పరిమితం. మిగతా కులాలవారికి విద్య నిషేదం. అదైనా మతపరమైన విద్య. స్త్రీలకైతే అవకాశాలే మృగ్యం.

కేరి ప్రాథమిక విద్యాలయాలు స్థాపించడానికి సమకట్టాడు. ఉత్తర భారతదేశంలో ఉన్న సమయంలోనే ఒక పాఠశాల స్థాపించాడు. బైబిల్ గ్రంథమే పాఠ్యపుస్తకం. అదే ధ్యాన పుస్తకం. విలియంకేరి పాఠశాల పురోగతి గుర్తించిన ప్రభుత్వం వారు మరికొన్ని పాఠశాలలు స్థాపించారు. అవన్ని కేరి విద్యా విధానంలో బోధన సాగించాలి. బెంగాల్‌లో భారతీయ భాషలలో నడుపబడే విద్యాలయాలకు కేరి మార్గదర్శి. సెరంపూర్‌లో ప్రారంభించిన ప్రాథమిక పాఠశాల జాషువా మార్ష్‌మన్, ఆయన సతీమణి హేనా ఆధ్వర్యంలో నడుపబడేది. వారిద్దరూ ఇంగ్లాండ్‌లోనే టీచర్ ట్రైనింగ్ పొందినవారు గనుక ఒక పద్ధతి ప్రకారమే విద్యాబోధ గణనీయంగా సాగింది. ప్రారంభదశలో 40 మంది విద్యార్థులే చేరారు. మరెక్కువ మందికి ఆస్కారమున్నా ఆంగ్లేయులు పిల్లలకు విద్య నేర్పి, తమ దేశానికి తరలిస్తారనే పుకారు వ్యాపించి నందున ఏడాదిపాటు అర్థం లేని స్థబ్ధత ఏర్పడింది. అర్థం చేసుకున్న ప్రజలు తమ మూఢత్వాన్ని సడలించుకున్నారు. భారతదేశంలో ఉన్న యూరోపియన్లు కూడా ఈ ఉద్యమానికి ఊతమిచ్చారు. మొదటి తరగతిలో బెంగాలి భాష, రెండవ తరగతిలో బెంగాలి, ఇంగ్లీషు భాషలు, మూడవ తరగతిలో బెంగాలి భాష, నాల్గవ తరగతిలో బెంగాలి, ఇంగ్లీషు భాషలు, మూడవ తరగతి నుండి చరిత్ర, భూగోళము, తదితర శాస్త్రాలు బోధించబడేవి.

సెరంపూరు విద్యావిధానం దేశమంతా ప్రాకి, సామాన్య ప్రజలకు విద్యాదానం చేసింది. 1800 సంవత్సరంలో పాఠశాలలకు అనుబంధంగా హాస్టలు వసతి కూడా కల్పించారు. మరో సంవత్సరానికి బాలికలక్కూడా హాస్టలు వసతి ఏర్పాటు చేయబడింది. స్త్రీలకు, భారతదేశంలో విద్యంటూ అబ్బిందంటే, అది మిషనెరీల చలవే అనాలి. బెంగాలి, ఇంగ్లీషు, లాటిన్, గ్రీక్, హిబ్రూ, పారశీకం, సంస్కృత, మరాటి భాషలు ఆ పాఠశాలలో బోధించ బడతాయి. గనుక ఎవరికి తోచిన భాషలు వారు నేర్చుకునే సదుపాయముంది. భారతదేశంలో మొట్టమొదటిసారిగా సెరంపూర్‌లో సండేస్కూలుకు అంకురార్పణ జరిగింది. కేరి కుమారులు, ఫెలిక్స్, విలియం, ఒక పోర్చుగీసు దేశస్తుడు జాన్ ఫెర్నాండెజ్ ఆ స్కూలుకు ఉపాధ్యాయులుగా నియుక్తులయ్యారు.

విలియం కేరి, ప్రతిభ, సేవాదృక్పథం, ఉద్యమం పట్ల అంకితభావం, బహుభాషా పాండిత్యం, ప్రజల నాల్కలపైన నానడమే కాకుండా, అంచెలంచెలుగా ప్రభుత్వం దృష్టికి వెళ్ళింది. విలియం కోటలోనున్న కళాశాలలో లెక్చరర్‌గా విలియంకేరిని నియమించింది. గవర్నర్ జనరల్ వెస్లీ స్వయంగా విలియం కేరిని ఆహ్వానించి బెంగాలి, సంస్కృతం, మరాఠి భాషలు బోధించు లెక్చరర్‌గా ఫోర్టు విలియం కాలేజిలో నియామకం చేశారు. అది గౌరవనీయమైన పదవి మాత్రమే గాదు. సాలుసరి 1500 పౌండ్ల జీతం.

**3 వ పేజి తరువాయి భాగం**

చందాపట్టి బల్లమీద పెట్టారు. అందులో అణా, అర్ధణా, పావలా తప్పితే ఇక అంతకుమించిన విలువగల నాణాలు ఏమీ పడలేదు.

వెంటనే మనోహరంగారు ఆశ్చర్యపోతూ 'ఇదేమిటి? చందా ఇలా వచ్చింది? మీరు మీ సంఘస్తులకు చందా విషయం చెప్పలేదా?' అని అన్నాడు.

అప్పుడు మా తండ్రి 'వీరంతా అన్యజనాంగములో నుండి ప్రభువు లోనికి వచ్చారండి. వారికి చందా గురించి చెబితే తప్పుగా భావిస్తారేమోనని చెప్పలేదు' అన్నాడు.

'రక్షణనువార్త చెప్పడానికి మీకు సిగ్గు అనిపించలేదు. కాని చందా విషయం చెప్పడానికి మీకు అవమానం కలుగుతుందా? మీ సంఘస్తులు అన్యజనాంగము నుండి వచ్చారు అన్నారు కాబట్టి మీకు తప్పితే ఎవరికి వీరి బాధ్యత ఉండదు. మీరు వారికి రావలసిన ఆశీర్వాదాలకు అడ్డుగా నిలుస్తారా? మీ బాధ్యత వారికి చెప్పడం. ఆశీర్వాదం ప్రభువు ఇస్తాడు' అని మరలా అరగంట సంఘస్తులకు దేవునికి ఇవ్వవలసిన కానుకలను గూర్చి చెప్పాడు.

చాలామంది తల్లిదండ్రులు వృద్ధాప్యములో తమ బిడ్డలు తమను విడనాడారని, చూడడంలేదని ఫిర్యాదు చేస్తుంటారు. తల్లిదండ్రులు బిడ్డలకు చిన్నతనం నుండి దేవుని నామమున ఇవ్వవలసినవన్ని నేర్పిస్తే వారి జీవితాల అంతములో బిడ్డల వలన ప్రేమ పొందుతారు.

ఒక బీద విధవరాలు, ఆమె ధాతృత్వము - యేసుప్రభువు యొక్క శిష్యులకు ఉపదేశము పొందుటకు కారణమయింది. ఆమె ఎంతటి ధన్యురాలు?

ఒక చిన్నపిల్లవాని ధాతృత్వము - అయిదు రొట్టెలు, రెండు చిన్న చేపలను యేసు చేతిలో పెట్టి పదివేల మందికి తృప్తిగా భోజనము పెట్టుటకు మాత్రమే కాకుండా ఇంకా పన్నెండు గంపల రొట్టెముక్కలు మిగులుటకు కారణమయింది.

ధాతృత్వము అనేది వ్యక్తి యొక్క సంపద మీద ఎన్నడు ఆధారపడియుండలేదు. దేవుడు మానవుని నిర్మించిన నాటినుండి మానవ మనస్సులో ఈ గుణమును ఆయన భద్రపరిచాడు. దేవుని ఉద్ధేశ్యములు మానవులలో నెరవేరాలంటే ఆయన మనలో ఉంచిన మౌళిక భావనలను మనం మన హృదయంలోనే పోషించాలి. అలా పోషిస్తున్నప్పుడే అవి వృద్ధిచెందుతాయి.

మనలో చాలామంది అవి ఆ కాలమునకు చెందినవి, ఈ కాలములో అవి చెల్లవు. ఇప్పుడు ప్రపంచము స్పీడులో ఉంది. కాలం మారింది అంటారు. ఎంత అవివేకము! అలాగయితే కాలమును బట్టి బైబిలును కూడా దేవుడు మార్చాలి కదా! దేవుడు కాలమును బట్టి మారడు. అలానే దేవుని వెంబడించేవారు కూడా నేటి స్పీడును బట్టి మారరు.

ధతృత్వము అనేది వ్యక్తి యొక్క సాంఘిక స్థితిని బట్టి అమలు జరుపబడదు. దానికి మూలస్థానము హృదయము. దేవునికైనా, మనుష్యులకైనా మనం ఇచ్చేది మన ఆర్ధికస్థితిని బట్టి కాదుగాని, దేవుని ప్రేరణను బట్టి జరగాలి. సిరి మనల్ని - ఎన్ని విషయాలలోనైనా, ఏ పరిస్థితులలోనైనా ఆదుకోగలదు అని మనం భావిస్తాము.

ఒక షాపులోనికి వెళ్ళాను. ఎదురుగా ఆ షాపు యజమాని పెద్ద కుమారుని ఫోటోకి దండ వేసి ఉన్నది. నాకు గుండె పగిలింది. ఆ యవ్వనస్తుడు నాకు బాగా తెలుసు.

'ఏమిటండి?' అన్నాను.

'పోయాడు' అన్నాడు ఆవేదనతో. 'మద్రాసు తీసుకెళ్ళాము. అయిదు రోజులు ఐదు లక్షలు ఖర్చుపెట్టాము. అయినా మాకు దక్కలేదు' అన్నాడు విచారంగా.

నిజానికి ఎక్కువ డబ్బులు ఖర్చుపెడుతున్న మల్టీస్పెషాలిటి ఆస్పత్రులలోనే ఎక్కువమంది మరణిస్తున్నారు. ధనం మనిషిని బ్రతికించగలిగితే - ఆ ఆస్పత్రులలో ఒక్కరు కూడా మరణించకూడదు.

**జీవనమంతయు పుస్తక రూపంలో విడుదలయ్యింది . వెల 40/- మాత్రమే.**

# సువార్తికుడిగా జాన్ డేవిడ్

12

అరుణ్‌కుమార్ కె. మహంతి, డైరెక్టర్, ఎ.ఎం.జి. ఇండియా ఇంటర్నేషనల్

**సువార్తికుల సాక్ష్యములు :**

**సిహెచ్. రాజు :**

నా పేరు సిహెచ్. రాజు. నేను విశాఖపట్నం జిల్లా అనకాపల్లి దగ్గరగా ఉన్న ఒక గ్రామంలోని క్రైస్తవ కుటుంబంలో జన్మించాను. మా తల్లిదండ్రులు ప్రతి ఆదివారం చర్చికి వెళ్తుండేవారు. తమకు మగపిల్లవాడు పుడితే, అతనిని సేవకు అర్పించుకుందామని వారు తీర్మానించుకున్నారు. వారి ప్రార్ధనల ఫలితంగా నేను జన్మించాను. వారు నన్ను దేవుని సేవకు అంకితం చేశారు. నేను చిన్నతనం నుంచి చర్చికి వెళ్తూ ఉండేవాడ్ని.

నా పదిహేనవ ఏట నేను మలేరియా, కలరాల బారినపడ్డాను. నా తల్లిదండ్రులు నా మీద ఆశ వదులుకున్నారు. నేను చావసిద్ధంగా ఉండి, నాకు ఆరోగ్యం కలిగితే ఆయన సేవకు నన్ను అర్పించుకోవాలని తీర్మానం చేసుకున్నాను. దేవుడు నా ప్రార్ధనలను అంగీకరించి విమోచన వాగ్దానాన్ని తెలియజేసే కీర్తన 91:14-16ను గుర్తుచేశాడు.

దేవుడు నన్ను స్వస్థపరచి బలపరిచాడు. 1998 మే 25న నేను బాప్తీస్మం తీసుకున్నాను. నన్ను సేవకు సంపూర్ణంగా సమర్పించుకొని అనకాపల్లి దగ్గరలో ఉన్న సత్యనారాయణ పురం అనే గ్రామంలో నా సేవను ప్రారంభించాను. ఇప్పుడు అక్కడ నలభై మంది విశ్వాసులు ఉన్నారు. నా పరిచర్య కొరకు, కుటుంబము కొరకు ప్రార్థించండి.

**కె. ముత్యాలయ్య :**

నేను చిత్తూరు జిల్లాలో ఒక క్రైస్తవేతర కుటుంబములో జన్మించియుంటిని మా తల్లిదండ్రులు విగ్రహారాధికులు. మా కుటుంబములో నేను ఐదవ సంతానము. నా మెట్రిక్యులేషన్ విద్యపూర్తి చేసిన తరువాత ఉద్యోగము నిమిత్తం విశాఖపట్నం వెళ్ళినాను. అక్కడ కాఫీ బోర్డ్‌లో రోజుకు అయిదు రూపాయల కూలికి పని దొరికినది. నేను చేసిన ఒక తప్పు వల్ల నా ఉద్యోగం పోయినది. నేను మళ్ళీ చిరునామా లేని ఫుట్‌పాత్ మనిషినయ్యాను.

దేవుని చిత్తము విచిత్రమైనది. ఆయన మహాకృపను బట్టి నన్ను ఒక క్రైస్తవ యువతి వివాహమాడినది. ఆమె మంచిది, క్రమముగా చర్చికి వెళ్ళునది. నేను మాత్రం విగ్రహారాధికుడుగా ఉండి హిందూ దేవాలయమునకు వెళ్ళేవాడను.

పోయిన నా ఉద్యోగం తిరిగి వచ్చినపుడు ఇది నేను పూజించిన హిందూ దేవుళ్ళ మహిమ వల్లనే జరిగినదని విశ్వసించాను. నా భార్యకు నేను అడ్డు తగిలి చర్చికి వెళ్ళవద్దు అని ఎన్నోసార్లు చెప్పినప్పటికీ, ఆమె మాత్రం చర్చి మానలేదు.

1994లో ఒక దైవజనుడు ద్వారా యేసుప్రభువు యొక్క సువార్త వినడం జరిగింది. దేవుడు సామెతలు 18: 22 ద్వారా దేవుడు నాతో మాట్లాడినాడు "భార్య దొరికిన వానికి మేలు దొరికెను. అట్టివాడు యెహోవా వలన అనుగ్రహము పొందినవాడు" నా భార్య ప్రార్ధనల ద్వారా దేవుడు నన్ను దర్శించాడని గమనించాను ఇంతవరకు నాకు సహాయం చేసిన దేవుని సేవ చేసి తరించాలని ప్రార్థించాను. దేవుడు నాకు బయలుపరచిన తరువాత జూలై 1995లో నా పనికి రాజీనామా సమర్పించాను. నా సమయమంతా సువార్త కొరకే కేటాయించాలని నిర్ణయించుకున్నాను. ప్రస్తుతం నేను విశాఖ మహానగరంలోని ఒక కాలనీలో సేవ చేస్తున్నాను. సంఘానికి ప్రతి ఆదివారము నలభై అయిదు మంది వస్తూ ఉంటారు. మా పరిచర్య కొరకు, కుటుంబం కొరకు ప్రార్థించండి.

వి. యేసురత్నం : నా పేరు వావిలి యేసురత్నం. మా ఊరు కొత్తూరు, విడవలూరు మండలం, నెల్లూరు జిల్లా. నేను పట్టపు కులమునకు చెందినవాడను. మేము విగ్రహారాధికులము. మా కులదైవము రాముడు.

వేేము ఆలాగు జీవిస్తూ ఉండగా మా గ్రామమునకు దైవసేవకులు, వచ్చి సువార్తను ప్రకటించు చుండగా విన్నాను. నేను ప్రకటన గ్రంథం 21:8 వచనలో వ్రాయబడిన మాటలు వినినపుడు నా హృదయములో ఒక విధమైన భయము కలిగినది ఎందుకంటే మానవునికి రెండు మరణములు ఉంటాయని నాకు అంతవరకు తెలియదు. దాని విషయమై దైవసేవకులు కె. యోహానుగారిని అడిగినపుడు ఆయన బైబిలు నుండి కొన్ని వాక్యములను నాకు చూపించారు. వాటిలో ఒకటైన పాపము వలన వచ్చు జీతము మరణమని ఆ దాసుని ద్వారా గ్రహించి నా పాపస్థితిని ఒప్పుకొని ప్రభువైన యేసుక్రీస్తుని నా స్వంత రక్షకునిగా అంగీకరించితిని.

ఈ విధముగా ప్రభు సన్నిధిలో కొనసాగుచుండగా దేవుని యొక్క పరిచర్య చేయవలయుననె ప్రేరణ కలిగినది. దైవసేవకులతో కలసి తిరుగుతూ అందరి అనుభవమును తెలుసుకొని సువార్తను ప్రకటిస్తూ ప్రకాశం జిల్లాలోని చిన్న గంజాము మండలము, రుద్రమాంబపురము గ్రామములో సంఘమును ఏర్పాటుచేసితిని.

సేవలో ఎదుర్కొనిన కష్టాలు : ఈ రీతిగా సంఘమును నడిపిస్తుండగా రుద్రమాంబపురంలోని గ్రామస్తులు క్రైస్తవులను అనగా 30 కుటుంబముల వారు ప్రభువును నమ్ముకొనుట వలన వెలివేయబడిరి. కొంతమంది సంఘస్తులను మరియు నన్ను కొట్టడం జరిగింది. మేమందరము కలిసి పాస్టరు యోహాను గారి ద్వారా కొంత స్థలమును కొని గృహములను ఏర్పాటు చేసుకొని దానికి నిరీక్షణ గిరి అని పేరు పెట్టుకొని నివసించు చుంటిమి.

దేవుడు చేసిన మేలులు : సంఘము స్థాపించి 15 సంవత్సరములు అవుతున్నది. నేటికి 60 మంది బల్ల ఆరాధన చేయుచున్నారు. దేవుని యొక్క కృప వలన మమ్ములను వెలివేసిన రుద్రమాంబపురం, రామచంద్రా పురము, పాత ఓడరేవు గ్రామాల నుండి కొంతమంది ప్రభువును నమ్ముకొని రక్షణ పొంది ఆయన సన్నిధిలో ఆనందించుచున్నారు. దయచేసి మా కొరకు మా పరిచర్య కొరకు ప్రార్థించవలసినదిగా ప్రభువు నామమున కోరుచున్నాము.

**ఎం. ఫిలిప్పు :**

నా పేరు ఎం.సాంబయ్య. నేను ధూళిపూడి గ్రామములోని ఒక హైందవ కుటుంబములో జన్మించితిని. మా కుటుంబము అంతా హిందూ మత దేవతల విగ్రహాలకు పూజలు చేస్తూ ఉండేవాళ్ళము. నేను చిన్ననాటి నుండి నా తల్లిదండ్రులు ఆచరిస్తున్న ప్రకారము ఎంతో నిష్ఠగా దేవతలకు పూజలు చేసేవాడ్ని. యవ్వన కాలములో స్నేహితుల వలన త్రాగుడు, లోకసంబంధమైన చెడు కార్యములను చేస్తూ జీవించేవాడ్ని. ఒకరోజు మా స్వగ్రామము అయిన ధూళిపూడిలో సువార్త అందించుటకు కొందరు సువార్తికులు వచ్చినారు.

'యేసుక్రీస్తు' పాపులను రక్షించుటకు నరావతారునిగా ఈ లోకంలో 2004 సం॥ల క్రితం జన్మించి, మానవుల పాపముల కొరకై సిలువ మరణము పొంది తిరిగి మూడవ దినమున మృత్యువును జయించి లేచాడు అని ప్రకటించిరి.

యేసునందు విశ్వాసము నుంచిన వారిని పాపముల నుండి క్షమించి తనతో కూడా పరలోకంలో జీవింపజేయుటకు ఆయన మరల తిరిగిరానైయున్నాడు. అని వారి సువార్త ద్వారా గ్రహించాను. మా హిందూ ధర్మశాస్త్రంలో మానవుని యొక్క పాపక్షమాపణ మరియు నిత్యరాజ్యము లేదు అని గ్రహించి యేసుక్రీస్తును ఆ క్షణమందే నా స్వంత రక్షకునిగా అంగీకరించి నా చెడు అలవాట్లకు స్వస్థి చెప్పి మారుమనస్సు పొందినాను. ప్రభువు యొక్క పిలుపును బట్టి సువార్తికునిగా సేవ చేయుటకు తీర్మానించుకున్నాను. నా కుటుంబములో అందరూ యేసుక్రీస్తుని తమ సొంత రక్షకునిగా అంగీకరించి విశ్వాస జీవితంలో ముందుకు కొనసాగుచున్నారు. నా సంఘములో 30 మంది విశ్వాసులు సంఘ ఆరాధనలో పాల్గొనుచున్నారు. నా కొరకు నా కుటుంబం కొరకు నా సేవా పరిచర్య కొరకు ప్రార్థించమనవి.

# సాక్ష్యము

**బంధం పద్మజ రాణి , కనిగిరి**

నా పేరు బంధం పద్మజరాణి. మాది కనిగిరి. యేసయ్య చేసిన మేలులను నేను మరువక మీ అందరి ముందు వాటిని తెలియజేయాలనే ఉద్ధేశ్యంతో వ్రాస్తున్నాను.

నా శ్రమలో నాకు సమాధానం కలుగజేసి, నా దుఖ:మును ఓదార్పుగా చేసి నన్ను మరణ పడకలపై నుండి సజీవంగా లేవనెత్తినందుకు, దేవుని కొరకై జీవించుటకు ఈ గొప్పతరుణంను నాకు దయచేసినందుకు దేవునికి వందనాలు చెల్లించుచున్నాను.

నా చిన్నతనం నుండి నేను మా తల్లిదండ్రుల దగ్గర గారాభంగా పెరిగాను. మా కుటుంబములో అమ్మానాన్నలతో కలిపి మొత్తం 9మందిమి. నేను ఆఖరిదానను. నా పైవారంతా బాగా చదువుకొని ఉద్యోగాలలో స్థిరపడ్డారు. నేను కూడ మంచి ఉద్యోగం చేయాలనే ఉద్ధేశ్యతో నాకు ఇష్టం వచ్చిన చదువును చదువుకోవడం ప్రారంభించాను. నాకు 2002 లో వివాహం అయింది. నా భర్తగారైన విజయ్‌గాంధి నాకు చదువులో మంచి సహకారం అందించారు. నేను యం.ఎ. బి.ఇడి., లైబ్రరి సైన్స్, కంప్యూటర్ సైన్స్ మొదలగు వాటన్నింటిలో పి.జి లు చేశాను. అయితే నేను తలంచినది దేవుని చిత్తం కాదేమో!

నేను చిన్నతనము నుండే దేవునిపై నమ్మకం విశ్వాసం కలిగి జీవించేదాన్ని ఒక క్రైస్తవ బిడ్డగా. యౌవనకాలంలో కొన్ని ఆటుపోట్ల వలన సాతాను శోధనలో అనేక వాటిపై శ్రద్ధచూపేదాన్ని కాని దేవుడు ఎప్పుడు నన్ను మరువలేదు. నన్ను ప్రతి విషయంలో కాపాడుతు వచ్చారు. 2002 లో వివాహం అయిన తరువాత మాకు 2004లో పాప పుట్టినది( వర్షితా గాంధి ). మరలా 3 సం॥ల వరకు పిల్లలు కలుగలేదు. మొదటిపాపకు తోడుగా మరొక బిడ్డ కావాలని ప్రార్ధించగా దేవుడు వా ప్రార్ధనకు సమాధానంగా మరొక పాపను ఇచ్చారు. అయితే పాప అనేక లోపాలతో పుట్టినది. నేను చాలా ఏడ్చాను. హాస్పిటల్‌లో నేను పడుకొని బిడ్డను చూస్తు ఏడ్చుచూ ....దేవా తండ్రి నాకెందుకు ఇలాంటి బిడ్డను ఇచ్చావు. నా పరిస్థితి ఈ విధంగా ఎందుకయ్యింది? నేను ఇప్పుడేంచేయాలి? హన్నావలె నా హృదయమును కుమ్మరించుకొని విజ్ఞాపనలతో మొరపెడితినె..మరి నాకు ఇటువంటి బిడ్డనిచ్చావే? మరి ఈ బిడ్డను ఏంచేస్తావో నాకు తెలియదు తండ్రి...నీవే నిర్ణయించు నేనైతే నాభారం నీపైనే వేస్తున్నాను అని ఏడ్చి అలాగే నిద్రపోయాను.

నా కలలో యేసయ్య నాకు ప్రత్యక్షంగా కనబడి నా బిడ్డను తన ఒడిలోకి తీసుకొని తలనుండి కాళ్ళ వరకు నిమిరి తల ఊపి తనవెలుగును నాకు చూపించి వెళ్ళిపోవడం నా కళ్ళారా చూశాను. అప్పటి నుండి బిడ్డను చూసి ఎవరు బాధపడినా నాలో దేవుడు ఏదోఒకటి చేస్తాడని ఏదో తెలియని నిర్ణయం. అలా ఆలోచిస్తు పడుకొని కృంగిపోతూ ఏడ్చుచూ దేవుని ప్రార్ధించేదాన్ని. ఒక రోజు అనగా 2009 డిసెంబరు 23వ తేదిన ఏడ్చుచూ – దేవా నేను బ్రతిమిలాడి ప్రార్ధించితే నా ప్రార్ధన ఆలకించి బిడ్డను ఇచ్చావు. మరి ఇటువంటి బిడ్డను ఎందుకు ఇచ్చావు, నా పాపములు, నా దోషాలు నీ పాదసన్నిధిలో ఒప్పుకొన్నాను కాదా తండ్రి మరి నాకు ఈ శిక్ష ఏమిటి అని పాపను రెండు చేతులతో పైకెత్తి పట్టుకొని నీవు ఏమి కోరుతున్నావో నాకు తెలియదు తండ్రి... నా హృదయం నీకు సమర్పించుకొని కన్నీటితో ప్రార్ధించుచున్నాను..నా కన్నీటిని నీకవిలలో చూసి నా దుఖ:మునకు సమాధానం కలుగజేయి... ఇంతవరకు నాకు అన్ని విధాల సహాయంచేసి ఏ కొదువ లేకుండా చేశావు... ఇంకా నా తప్పులు ఏమైనా ఉంటె క్షమించండి...అందరు నీ పుట్టిన రోజును జరుపు కుంటుంటె నాకు నీవు ఇచ్చిన ఈ పుట్టిన బిడ్డను చూసి నీ పుట్టినరోజు ఎలా జరుపుకోగలను తండ్రి అని వేడుకొంటున్న సమయంలో దేవుఇు నా నోటివెంట “ నీ సేవకై ట్రైనింగ్ చేస్తాను ” అని ఒప్పుకోవడం నా నోటి వెంట వచ్చింది. వెంటనే నా భారమంతా దిగిపోయి ప్రశాంతంగా ఏడ్చాను.

ఆ రోజు రాత్రికి పాపకి పాలు తాపించి నిద్రపుచ్చి నేను నిద్రపోయాను. తెల్లవారింది...అది డిసెంబరు 24. యేసయ్య నా బిడ్డను తీసుకొనివెళ్ళాడు. నిద్రలోనె ఆ బిడ్డ వెళ్ళిపోయింది. అప్పుడు నేను ఏడుస్తుంటె దేవుడు నాకు కనబడి ఇటువంటి బిడ్డలను నేను చూసుకోగలను నశించిపోతున్న ఆత్మలను మార్చు అను శబ్ధం నాకు స్పష్టంగా తెలియజేయడం జరిగింది.

మా తల్లిదండ్రుల ప్రార్ధన వలన నేను దేవుని ద్వారా దీవించబడితే నా ప్రార్ధనను దేవుడు దీవించి నన్ను తన సేవకై వాడుకోవాలని దేవుని చిత్తమైవున్నదనుకొని నేను ట్రైనింగ్ కోసం ఎదురుచూస్తు వేరే ఉద్యోగంలో చేరి ఆలస్యంచేశాను. మరలా నాకు భయంకరమైన మరణం ఎదురైనది. కాని దేవుడు మరలా తన బిడ్డగా తన సేవకు వాడుకోవాలని గుర్తు చేస్తు నన్ను మరణపడకపై నుండి కాపాడారు.

అది ఏమిటంటే ఫిబ్రవరి 6 వ తేదిన నాకు ఊపిరితిత్తులలో వ్యాధి వచ్చింది. దాని వలన రక్తం మొత్తం చెడిపోయి గుండె పెరిగి కాళ్ళు, చేతులు వాచి నిద్రలేకుండా ప్రాణాపాయస్థితిలో అమృత హాస్పిటల్ చేరాను. అయితే నా పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు ఐ.సి.యులో ఉంచారు. బయట మా వాళ్లంతా అన్ని చర్చిలకు , అన్ని మినిస్ట్రీలకు ఫోన్లు చేసి ప్రార్ధించుమన్నారు. లోపల ఐదారుగురు డాక్టర్ల పర్యవేక్షణలో నాకు అన్ని టెస్ట్‌లు చేస్తున్నారు. ఆ తరువాత 3రోజులకు నేను కళ్ళు తెరిచాను. అయితే నాలో పల్స్ పడిపోయింది. రక్తం లేదు. కోమాలోకి వెళ్ళె పరిస్థితులలో డాక్టర్స్ కరెంట్ షాక్ పెట్టసాగారు. 4,5 సార్లు పెట్టారు. ఆ తరువాత నేను నిద్రపోయానంట. మరుసటి రోజు డాక్టర్లు నీవు చాలా అదృష్టవంతురాలివి సమయానికి షాక్ ఇవ్వడం వలన కోలుకున్నావు అన్నారు. ఆ తరువాత మరలా 2 రోజులకు 2వసారి సీరియస్ అవుతున్న సమయంలో నేను దేవా నాకేమైనది, నాకేమైనా అయితే నా బిడ్డ, నా భర్త దిక్కులేని వారు అవుతారు తండ్రి ఒకవేళ నన్ను తీసుకొంటే నీ పరలోక రాజ్యంలో చేర్చుకో అని నా పాపములన్ని కడిగివేసి నన్ను క్షమించు , నన్ను బ్రతికించు అని ప్రార్ధించి బిగ్గరగా దేవుని పాటలు పాడటం మొదలు పెట్టాను. ఆ స్థితిలో కూడ దేవునిపాటలు పాడుతుంటె ఐ.సి.యు లో పాడకూడదని తెలిసిన డాక్టర్లు కూడ ఆమె చనిపోతుంది కనుక పాడుకోమని వదిలేశారు. నా పాటల వలన ప్రక్కన ఉన్న పేషంట్స్ చాలామంది ప్రార్ధించి మారుమనస్సు పొందారు. నర్సులు, కాంపౌండర్లు కూడా ప్రార్ధించారు.

ఆ తరువాత తెల్లవారుజామున మూడున్నరకు 3వసారి సీరియస్ అయితే మా వాళ్ళందరిని పిలిపించి 25సార్లు కరెంట్ షాక్ పెట్టారు. అలా షాక్ పెట్టేటప్పుడు యేసయ్య నాకు ప్రత్యక్షమై తన భూరతో నా నోటిలో ఊదటం జరిగింది. అప్పుడు కోమాలోనుండి నిద్రలోకి వెళ్లాను. ఆ ముందు రోజు నేను చనిపోతానని నా కూతురుని పిలిపించుకొని ప్రార్ధించుకున్నాను. నా బిడ్డ ప్రార్ధన, నా భర్త ప్రార్ధన, మా అత్త,అక్క గారల ప్రార్ధనలను వినిన దేవుని కృపవలన బ్రతికాను. ఆ తరువాత 10రోజులు హాస్పటల్‌లో ఉన్నప్పుడు డాక్టర్లు మేమైతే నిన్ను బ్రతికించలేదమ్మా! నీవు నమ్మిన నీ దేవుడే నిన్ను బ్రతికించారు. అంతా దేవుని కృప అంటూ వాళ్ళు ఆశ్చర్యపోయారు. నా జీవితంలో జరిగిన ఈ ఆశ్చర్యకార్యమును బట్టి కొందరు డాక్టర్లు , నర్సులు మారుమనస్సు పొందారు.

22రోజులకు హాస్పటల్‌నుండి వచ్చి 6 నెలలు బెడ్ రెస్ట్ తీసుకున్నాను. మా ఇంటికి హన్నాకృప పత్రిక వస్తుంది. అందులోని ఫోన్ నెంబర్ తీసుకొని ఫోన్ చేసి నా విషయం చెప్పి ప్రార్ధించమన్నాను. ఆ తరువాత 3 నెలలకు వెళ్ళి పరీక్షలు చేయించుకుంటె పెరిగిన నా గుండె యధాస్థానంలోకి వచ్చినదని తెలిసింది. చాలా ఆశ్చర్యం . ఎందుకంటె అలా పెరిగిన గుండె మామూలుగా రాదు. జీవితాంతం మందులు వాడాలి. ఇక మందులతో పనిలేదు. ఇది దేవుని అద్భుతక్రియ అని చెప్పారు. దేవుడు తన జీవాత్మను భూరతో నా మీద ఊది సంపూర్ణ స్వస్థతను చేకూర్చాడు. నా జీవితాంతం దేవుని సేవకై వాడబడుటకు నా గురించి , నా కుటుంబం గురించి ప్రార్ధించండి. దేవునికి నా కృతజ్ఞతలు . ఆమేన్....

# యోగ్యురాలు



**(దైవజనురాలు - చెల్లి సంతోషమ్మ గారి సాక్ష్యము)**

**రచన : శ్రీమతి డి. పరిశుద్ధం, బి.యస్.సి, బి.ఇడి.**

**6. గ్రామాలలో దేవుని సేవ** : దేవునితో అతి సన్నిహిత జీవితము కొనసాగించుట సంతోషమ్మగారు నేర్చుకొనిరి. దేవుని నడిపింపును బట్టి అనేకులగు హిందువులు, ముస్లింలు కూడ ప్రభువు వైపు తిరుగుచుండిరి. రాత్రంతయు ఆత్మల కొరకై అంగలార్చు చుండెడిది. దగ్గుపాడు ప్రక్క గ్రామములకు సేవ వ్యాప్తి చెంద వలెనని ఆశ యుండెడిది. దేవుని సేవకొరకై ఎంతో డబ్బులు ఖర్చు పెట్టెడిది. ప్రభువా నీ సేవ కొరకై డబ్బులు కావాలి అని ప్రార్థించి, విశ్వాసంతో కనిపెట్టుచుండెడిది. ఆశ్చర్యరీతిగా డబ్బులు వచ్చేవి. ఒక్కొక్క గ్రామపు అక్కర విషయం ప్రార్థించెడిది. ప్రభువు చూపించినపుడు మాత్రమే వెళ్ళుట ఆమెకు అలవాటు. క్రొత్త సేవను దయచేయి ప్రభువా అని ప్రార్థించుట క్రమముగా పెరిగినది. దేవుడు ఆశ్చర్యరీతిగా ద్వారములు తెరిచెను. అమ్మగారి ప్రార్థనల శక్తిని గూర్చి, దేవుడు చేయు కార్యములను గూర్చి చుట్టు ప్రక్కల వ్యాపించిపోయెను. ముఖము తెలియనివారు సహితము వచ్చి సంతోషమ్మగారిని తమ గ్రామముల యొద్దకు వచ్చి వాక్యమందించమని ఆహ్వానించిరి. ఆనాటి సేవలో ముఖ్య కేంద్రంగా దగ్గుబాడు ఉండేది. ఇక్కడనుండి దేవుని వెలుగు వ్యాప్తిచెందెను. అమ్మ వాక్యం వినుటకు అనేకులు హిందువులు, మహమ్మదీయులు, స్త్రీలు చేరుకునేవారు. ఆ ప్రారంభపు ఉజ్జీవంలో దేవుని పరిశుద్ధాత్మ సమృద్ధిగా దిగేది. ఒకరాత్రి సంతోషమ్మగారు వాక్యం అందించి, ప్రార్థించుటకు సమయమిచ్చెను. పరిశుద్ధాత్మ అలలు ప్రజలపై బడెను. గొప్ప మూలుగులతో అనేకులు పాపములు ఒప్పుకొని ప్రార్థించుచుండిరి. దేవుని జీవాత్మ ప్రజలందరిపై దిగెను. పెద్ద ధ్వని ఆ ప్రక్కల వినబడెను. ఊరులోని ప్రజలందరు ఏదో తగవు జరిగినందున ఇంత పెద్ద శబ్ధము వినబడుచున్నదని హిందు, మహమ్మదీయులగు వారనేకులు చర్చి చుట్టుముట్టిరి. అది పరిశుద్ధాత్మ జరిగించు క్రియయని కొందరు గ్రహించిరి. అప్పటినుండి దగ్గుబాడు గ్రామంలో అనేకులు ప్రభువువైపు తిరుగుటకు ప్రారంభించిరి. పరిశుద్ధాత్ముడు అనేకులతో మాట్లాడుట మొదలయ్యెను. క్రొత్త ఆత్మలు సంఘములో చేర్చబడుచుండిరి. చర్చి పట్టజాలని ప్రజలు ప్రతిదినము హాజరగుచుండిరి. ప్రభువు పంపుచున్న నూతన ఆత్మలతో సంతోషమ్మగారు తన విరామ సమయమునంతటిని వాడుచుండిరి. ఈ విధముగా ఆత్మలు లభించుట చూచుకొలది ఆనందముతో, ప్రార్థనలతో ఆత్మల కొరకై వేడుకొనుట అమ్మగారు మానలేదు. ఈ ఉజ్జీవము ప్రక్కలకు క్రమముగా వ్యాపించెను.

ఉప్పుగుండూరులో : ఇది అమ్మగారి జన్మస్థలం. ఈ గ్రామం కొరకు ఎంతో ప్రార్థించేది. వారి సోదరీలు, తమ్ముళ్ళ కొరకు ప్రార్థించినది. తమ్ముడు యేసురత్నంను గట్టిగా మందలించేది. యేసురత్నంగారు మారుమనస్సు పొంది అక్కడనే సేవచేశాడు. అమ్మగారి ప్రార్థనా శక్తికి స్వంత బంధువులందరు ఆశ్చర్యపడి "ఈమెకు ఈ జ్ఞానమెక్కడ నుండి వచ్చినది? అని అనేవారు. దేవుడు అనేకులగు హిందువుల కొరకు ప్రార్థించమని చెప్పినందున అమ్మ భారముతో చేసెడిది. ఇప్పుడు ఈ గ్రామసేవలో ఎక్కువ మంది హిందువులే హాజరగుచున్నారు. దైవజనులగు జాన్ అయ్యగారు, దేవసహాయంగారు ఈ పరిచర్యలో బలముగా వాడబడిరి. అమ్మ కాలంలో ఈ గ్రామము గొప్ప ఉజ్జీవమును రుచి చూచినది.

కారంచేడు : ఇది క్యాథలిక్ మతపువారి కేంద్రము. దేవుని ఆత్మ నడిపింపును బట్టి అమ్మ ఇక్కడ హిందువుల మద్యను, క్రైస్తవుల మధ్యను సేవ ప్రారంభించినది. దేవుని ఆత్మ తాకిడికి ప్రజలు తాళలేక ఏడ్చేవారు. ఆ గ్రామంలో అందరు అమ్మ ప్రార్ధన సంగతి విని ఆశ్చర్యపడిరి. స్త్రీలు ఎందరో పశ్చాత్తాపము పొంది, భర్తల దగ్గర క్షమాపణ కోరుకొనిరి. అక్కడ సువార్త సభలు జరుపుచుండిరి. స్టూవర్ట్ పురం దేవసహాయం అయ్యగారు ప్రసంగించుచుండగా కొందరు యవ్వనస్తులు వచ్చి కూటములు ఆపండి. పందిరి ఎవరు వేయమన్నారు? పీకి పారేస్తాం" అందరు పురుషులలో ఎవ్వరు ఏమి మాట్లాడక భయపడి యుండిరి.

గాని అమ్మ లేచి నిలబడి "పందిరి పీకి వేయండి, మేము టవెళ్ళిపోతాము" అని బిగ్గరగా చెప్పినది. అమ్మ ధైర్యంను చూచి ఆ వచ్చిన యువకులు సిగ్గుతో తిరిగివెళ్ళిరి. సభలలో గొప్ప ఉజ్జీవము లేచినది.

**కేశవరపుపాడు :** ఈ స్థలంలోను, జరుగులవారి పాళెంలోను అనేకులగు అన్యులగు స్త్రీలు అమ్మ సలహాల కొరకు వచ్చియుండిరి. ఎక్కువమంది జబ్బుతో నుండి వచ్చే వారు. అమ్మ ప్రార్థించగానే బాగైపోయేది. గొప్ప ధనికుల ఇండ్లకు కూడ వెళ్ళి సువార్త బోధించేది. వారి భర్తలను కూడ పిలిచి" నీకుటుంబం బాగు పడాలంటే, నీవు ప్రభువును నమ్ముకోవాలి" అనేది కొందరు పురుషులు కూడ ఇక్కడ మారుమనస్సు పొందిరి. ఇంకనూ ఆ సేవ నిలిచేయున్నది.

**ఇడుపులపాడు :** ఇక్కడనున్న నామకార్థ క్రైస్తవ సంఘమునకు అమ్మగారు ఆహ్వానింపబడిరి. ఎందరో ఉపాధ్యాయులు కూడా ఇక్కడ అమ్మ వాక్యం కొరకు వచ్చేవారు. వాక్యమందించుచూ ఇక్కడనుండి సువార్తీకులు లేస్తారు అని చెప్పినది. ఇప్పుడు కొందరు సువార్తికులు లేచి సేవలో నున్నారు.

**ఇంకొల్లు – పావులూరు :** ఆ ప్రాంతములో ముఖ్యమైన గ్రామములు ఇవి. ఆత్మ నడిపింపును బట్టి అమ్మ ఈ స్థలములకు వెళ్ళిరి. అక్కడ నున్న ఉపాధ్యాయులు ఆహ్వానించిరి. సువార్త వినిన తర్వాత అనేకులగు హిందువులు హెచ్చరిక పొందిరి. అమ్మ ప్రారంభించిన ఈ సేవ ఇప్పటికి సాగుచున్నది.

గ్రామములలో తిరిగి సేవజేయాలనే ఆసక్తితో భర్త మోషేగార్ని కొందరు సోదరులను వెంటబెట్టుకొని దగ్గుబాడు చుట్టుప్రక్కల గ్రామములన్నిటిని తిరిగి సేవచేస్తూ ఉండేది. ఆత్మల ఆసక్తి మరి ఎక్కువగా ఉండేది.

**7. స్త్రీల మధ్య పరిచర్య :** పరమగీతములు 1:15లో " నీ కన్నులు గువ్వకండ్లు" అని వ్రాయబడి యున్నది. అటులనే సంతోషమ్మగారి కండ్లు బహు పవిత్రముగా నుండేవి. గువ్వ కండ్లు పవిత్రముగా నుండుటయే గాక, కన్నీరు కారునట్టివి కూడా! సంతోషమ్మగారు పాపము చేయు యవ్వనస్తులను చూచి సహించగల్గేది కాదు. పవిత్రతను కోరు ఆమె కండ్ల నుండి కన్నీరు కారేవి. ప్రభువా! ఎప్పుడు ఈ అమ్మాయి నీ బిడ్డ కాగలదు? నీవు ఈ స్త్రీని రక్షించవా అని దుఃఖారావము సలుపు గువ్వవలె నుండెడిది అమ్మగారు. రక్షించబడిన సమరయ స్త్రీ తన సాక్ష్యమును చెప్పి సమరయులలో అనేకులను దేవునివైపు త్రిప్పగల్గినది కదా! ప్రిస్కిల్ల పెనిమిటితో సహకరించి పౌలుగారి పరిచర్యలో ప్రధమురాలు కాగల్గినది కదా! ఈ సత్యములు జ్ఞప్తిలో నుంచుకొని ప్రభువు సేవ చేయవలయును అనే దీక్ష సంతోషమ్మగారిలో కల్గినది.

ధనికులగు గొప్పవారైన అందరు స్త్రీల యొద్దకు బహు ధైర్యంతో వెళ్ళి వాక్యమునందించే ఆశగల స్త్రీ సంతోషమ్మ. వాక్యము బోధించుటలో మొహమాటము లేక – నీవు యేసును నమ్మకపోతే నాశనమౌతావు జాగ్రత్త అని గట్టిగా హెచ్చరించేది. అమ్మగారి స్వరం విన్న స్త్రీలందరు క్రీస్తునందలి విశ్వాసపు మెట్టుకు లేవనెత్తబడిరి. బోధించుటలో సింహము వంటి ధైర్యము గల్గిన స్త్రీ ఈమె. అమ్మగారి దగ్గర మారుమనస్సు అనుభవంలోనికి వచ్చినవారు తమ స్వంత శరీర సంబంధులగు బిడ్డలే కాకుండా – అనేకులగు స్త్రీలు ప్రభువును నమ్మి, రక్షణ పొంది, దేవుని నమ్మకముగా సేవించు వారును గలరు. అనేకులగు స్త్రీలు అమ్మగారి వాక్య ప్రభావము వలన రక్షించబడిననూ ఆణిముత్యములవలె వెలుగొంది ప్రభువును సేవించు కొందరి గురించి తెలుసుకుందాము. వారిలో...

**రాయన సత్యవతమ్మగారు :** చిన్న వయస్సులోనే భర్తను కోల్పోయున్న తరుణమున దుఃఖములో నుండగా – అమ్మగారు వారి ఇంటికి వెళ్ళి సువార్త బలముగా అందించిరి. దేవుని ఆత్మ ఆమెపై దిగెను. పశ్చాత్తాప పడుచుండగా సంతోషమ్మగారు ఇట్లు ప్రార్థించిరి – తండ్రీ! సత్యవతమ్మను రక్షించుమము, ఆమెను రక్షించకపోతే నీ జీవగ్రంథము నుండి నా పేరు తుడిచివేయుము, అని ప్రార్థించెనట. ఎంతటి ప్రార్థన పట్టు! దేవుడు ఆమెను రక్షించెను. సత్యవతమ్మగారు – సంతోషమ్మ గారిని గూర్చి చెప్పినదేమనగా "ఆమె నాకును తల్లియే! లోకసంబంధమైన విషయాలు ఎన్నడును ఆమె మాట్లాడలేదు. పరలోక సంబంధమైన విషయాలే మాట్లాడేది".

# వేదముల సాక్ష్యము 9

వి.జె. పట్నాయక్, జాయింట్ డైరెక్టర్, అగ్రికల్చర్ (రిటైర్డ్)

(హిందూ మతములోనికి తిరిగి రమ్మనియు అందుకు ఒప్పుకున్నట్లయిన ప్రాయశ్చిత్తము చేయుటకు ఏర్పాట్లు చేతుననియు తన తండ్రిగారు తనకు తరచు వ్రాయుచుండిన లేఖలకు 1889సం॥ జూన్ 2వ తేదీని ఈ విధముగా ప్రత్యుత్తరమిచ్చిరి.)

"ఆత్మ చిరసౌఖ్యమీ క్రీస్తు మత సిద్ధాంతమగు క్రీస్తు మరణ పునరుత్థాన మందును పాదింపబడియున్నందున దాని ననుసరించవలెనను సంగతి కల్లయనిన మరి యెక్కడ నా చిరసౌఖ్యము గలదో నాకు చెప్పియొప్పించు వరకు, నా శరీరమును చీల్చినప్పటికిని, అట్టి శరీరము నాశనమయ్యేది గనుక లక్ష్యపెట్టక, నిత్యమగు నాత్మ యొక్క నిత్య సంతోషమునకై ఈ మతమును విడువనేర. ప్రతి మనిషియు నాలుగు దినములుండి నాశనమైపోయే శరీరమును గూర్చియే ముఖ్యముగా చింతింపక నిత్యముగా నుండు ఆత్మ నరకమునకు పోక రక్షించబడి స్వర్గగామియగు మార్గమునే మొదట నాలోచించవలెను... మనుష్యుడు తనంతట తానే తన ధర్మకార్యములవల్ల నట్టి స్వర్గమును సంపాదించు కోనలేడు... దయామయుడగు దేవుడు తన యాత్మతో మనుష్య శరీరమందు పుట్ట, పాపుల నరకమరణమునకు బదులు తన శరీరమును మరణింపనిచ్చి, తాను మృత్యుంజయుడై లేచి పరముచేరెను. కాననెవడు దేవమనుష్యుని చావునందు తన పాపశిక్షయు, ఆయన పునరుత్థానమందు తన పాప శిక్ష విముక్తియు గలదని చూచి ఆయన యాజ్ఞానువర్తియగునో, వాడే రక్షింపబడి పరము చేరును. ఈ దేవమనుష్యుడు యేసు క్రీస్తు కాబట్టి అట్టి యేసుక్రీస్తును నేనెట్లు విడువగలను? ఇప్పుడు క్రీస్తునందు నాకున్న ఆత్మశాంతి సంతోషము పూర్వమతమందు నాకుండలేదు. కనుక మీరును క్రీస్తును వెంబడించి నిత్య సంతోషము నొందుదురు గాక".

**నా సాక్ష్యము :** నేను క్రైస్తవుడనైయున్నందుకు బహుగ సంతోషించుచున్నాను. ఎందుకనగా, సత్యము నెరిగిన అనేకులు, కాదు అనలేని సత్యం, అవును అనలేని మనస్సుల మధ్య నలిగి సతమతమగుచున్నారు. నా తాతలు శ్రీ గుండ్రేటి అప్పల నరసయ్య పట్నాయక్ (మెంటాడ), ఆయన సతీమణి జానకమ్మ (పిట్టాడ) (తండ్రి తరపున), శ్రీ పంగ అప్పన్నదొర (సోంపేట) ఆయన సతీమణి రాధామణమ్మ (పర్లాక్మిడి) (తల్లితరపున) కులమును, ఆస్తులను, స్వకీయులను వదలి క్రీస్తునందు విశ్వసించిన హేతువు చేత ధైర్యముగా క్రీస్తు నంగీకరించు భాగ్యము నాకు కలిగినది.

యేసుక్రీస్తు నందు విశ్వాసముంచినందున అప్పల నర్సయ్య పట్నాయక్ గారిని, ఆయన కుటుంబమును వెలివేసి చాకలి మంగలి వారి యొక్క సేవ అందకుండు నట్లును, మంచి నీటి బావి యొద్దకు రాకుండునట్లును చేయగా ఆస్థులను ఇంటిని వదిలి భీముని పట్టణమునకు వలన పోయి, అప్పటికే విద్యావంతులైనందున సువార్తికులుగాను, ఉపాధ్యాయులుగాను జీవనము చేసిరి. శ్రీ పంగ అప్పన్నదొరగారి భార్య తన కులమును కుటుంబ గౌరవమును వదలలేక భర్తగారిని విడిచి కన్న వారింటికి వెళ్ళిపోయెను. కొద్ది కాలములోనే మృత్యువు ఆమెను స్వీకరించినది. ఈయనను తన స్వకీయులు విసర్జించిన రీతిని రాధామణమ్మగారు కూడ తృణీకరింపబడి దిక్కులేక క్రైస్తవుల వసతి గృహములో జీవించుచుండిన పరిస్థితులలో ఆమెను పెండ్లి చేసుకొనిరి. ఇట్లు అనేక కష్టనష్టము లనుభవించినను మా పితరులు తమ విశ్వాస పూరితమైన సత్యానుభవములో నిలకడగా యుండినందున సజీవ సత్యమును నేనును, నా ఇంటివారును నిర్భయముగా స్వీకరించి ఆత్మశాంతియు, వాడబారని మహిమయుక్తమైన ఆనందమును అనుభవించుచున్నాము. నా భార్య తాతగారు మధురై జమిందారు కుమారుడు. ఈయన పేరు శ్రీ జి.వి. వేదనాయగం. ఈయన "నేను నీవు ద్వేషించుచున్న యేసు క్రీస్తు" అను గొప్ప స్వరము విని ధన, ఘన, మత గౌరవము

వదలి క్రీస్తు భక్తుడాయెను. యేసు క్రీస్తు మార్గము ఇరుకైనది. అయినను అది మోక్షము చేర్చును. గనుక బైబిలులో ఇట్లు వ్రాయబడియున్నది. "ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధనను భవించిన యెడల అతడు సిగ్గుపడక, ఆ పేరును బట్టియే దేవుని మహిమ పరచవలెను" 1 పేతురు 4:16 ఇదే నా పితరులు, నా భార్య పితరులు చేసిరి.

నీవు పూచించుచున్న వేల్పునొద్దకు మరణా నంతరము వెళ్ళుదునను ధృడ విశ్వాసము నీకున్నదా? నాకైతే మరణము మోక్షప్రవేశము. ఎందుకనిన మృత్యుంజయుడైన యేసుక్రీస్తు తాను వాగ్దానము చేసినట్లుగా నా అవసాన సమయమున నన్ను తనతో నిత్యముండునట్లుగా తన యొద్దకు నా ఆత్మను స్వయముగా తీసుకొనివెళ్ళుదును. అయితే శరీరము మాత్రము సమాధిచేయబడును. యేసుక్రీస్తు పరలోకము నుండి గిగి వచ్చునపుడు ఈ శరీరము లేచి ఆకాశమండలమునకు కొనిపోబడును. జై యేసు నామమునకు జై.

వేదములు హరిజనులకు, గిరిజనులకు మాత్రమే కాదుగాని సర్వజనులకు.

తుది పలుకు : నీవు ఈ సత్యముల నంగీకరించి నందున లాభముగాని, అంగీకరించక పోయిన నష్టము గాని, నాకు ఇహమందులేదు. తత్ఫలితముగా రహస్యమందు చూచు దేవుడు మోక్షములో తీర్పు దినమున ఇచ్చును. ఇతరుల ప్రేరణ వలనగాని, సహాయమువలనగాని ఇది వ్రాయలేదు. యేసు ప్రేమయే దీనికి కారణము.

మిక్కిలి ప్రేమతో

ఇట్లు

వి.జె. పట్నాయక్ (జాయింట్ డైరెక్టర్ (అగ్రికల్చర్) రిటైర్డ్)

**ప్రసంగములు పత్రికలో ప్రచురణ కొరకు పంపవద్దు**

# కొడవటికంటి రచనలు

| | | |
|---|---|---|
| 1. | మడిమెను పట్టుకొనినవాడు | - 25రూ. |
| 2. | జప్నత్పనేహు | - 30రూ. |
| 3. | ఆసెనతు | - 65రూ. |
| 4. | అపోస్తలుడు | - 60రూ. |
| 5. | బర్నబా | - 30రూ. |
| 6. | తివెూతి | - 40రూ. |
| 7. | నా చిత్తానుసారుడు | - 80రూ. |
| 8. | గుంట నుండి మింటికి | - 50రూ. |
| 9. | విశ్వాసంలో ఓ మెట్టు | - 60రూ. |
| 10. | విశ్వాసంలో మరో మెట్టు | - 65రూ. |
| 11. | తోటలో పనివాడు | - 20రూ. |
| 12. | గోత్రకర్త | - 50రూ. |
| 13. | నా కుటుంబము | - 25రూ. |
| 14. | నా దూత | - 50రూ. |
| 15. | నా కుమారి | - 60రూ. |
| 16. | నా స్నేహితుడు | - 50రూ. |
| 17. | అంత్యదినములలోని యదార్ధ ప్రవక్త | - 50రూ. |
| 18. | హన్నాకృప సజీవసాక్ష్యాలు -1 | - 65రూ. |
| 19. | హన్నాకృప సజీవసాక్ష్యాలు -2 | - 65రూ. |
| 20. | ప్రయాణంలో ఓ మజిలి | - 65రూ. |
| 21. | నాజరు (సమ్సోను జీవిత చరిత్ర) | - 65రూ. |
| 22. | సువార్తలలోని యేసుకథ | - 75రూ. |
| 23. | యేసుకథ రెండవ భాగం | - 75రూ. |
| 24. | యేసుకథ మూడవ భాగం | -75రూ. |
| 25. | జీవనమంతయు | -40రూ. |

+ + +

| | | |
|---|---|---|
| 26. | విశ్వాసము - విజయము | |

**కొడవటికంటి రచనలు మొత్తం ఇప్పటికి ఇరవై ఆరు.**

సశేషం

## క్విజ్ నవంబర్ నెల ప్రశ్నలు 90

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే ఈ శీర్షిక ఉద్దేశ్యం.

**యోవేలు 1 వ అధ్యాయం నుండి 3 వ అధ్యాయము వరకు**

**1. సైన్యములకు అధిపతియైన యెహోవా సైన్యం ఎవరు?**

**2. సర్వశక్తుని యొద్ద నుండి వచ్చినవి ఏవేవి?**

### ఈ నెల పోషకులు :

**ఆగష్టు 21 నుండి సెప్టెంబర్ 17, 2012 వరకు మాకు చేరినవి.**

| | | |
|---|---|---|
| శ్రీ నిమ్మగడ్డ సుధీర్ | హైదరాబాదు | 4000 |
| శ్రీ చేబ్రోలు సాల్మన్‌రాజు | నరసారావుపేట | 2000 |
| శ్రీ యడవల్లి ప్రసాదరావు | హైదరాబాదు | 2000 |
| శ్రీమతి కె. విక్టోరియా రుక్మిణి, | మార్కాపురం | 1000 |
| బ్రదర్ షాలేమ్ విక్రాంత్ వర్ధన్ | గుంటూరు | 1000 |
| డా॥ జడ్.సి. దేవదానం | కర్నూలు | 1000 |
| అపోస్తలుడైన ఎబినెజరు | హైదరాబాదు | 500 |
| బ్రదర్ సి.ఎల్.హెచ్. బెన్నిసన్ | బెంగుళూరు | 500 |
| బ్రదర్ మద్దిరాల బోయజు | ఒంగోలు | 500 |
| కుమారి కె. ప్రసన్నభారతి | ఒంగోలు | 500 |
| శ్రీమతి కూచిపూడి సౌభాగ్యం | ఒంగోలు | 200 |
| శ్రీ తెంటు చంద్రశేఖర్ | విజయవాడ | 200 |
| శ్రీ జంగాల ఆనందం | ఒంగోలు | 200 |
| శ్రీమతి శ్రీదేవి | భీమిలి | 200 |

✦ ✦ ✦

| | | |
|---|---|---|
| శ్రీ ఎద్దల సూధాకర్ | షార్ | 1000 |
| శ్రీ దొబ్బలపూడి దేవదానం | చెన్నై | 1000 |
| శ్రీ గుండాబత్తిన స్టాలిన్ | మీరట్ | 1000 |
| శ్రీ చిక్కాల ఫ్రెడరిక్ నతానియేల్ | చీరాల | 1000 |
| శ్రీమతి మల్లెల కుమారి | బాపట్ల | 1000 |
| శ్రీమతి సుఖద | విజయవాడ | 500 |
| రెవ. డా॥ కె. విక్రాంత్ బాబు | ఒంగోలు | 500 |
| శ్రీమతి పులుకూరి సూర్యకాంతం | నెల్లూరు | 500 |
| రెవ. తేళ్ళ ఐజక్ | అమ్మనబ్రోలు | 500 |
| శ్రీమతి కత్తి మేరి హేమలత | టంగుటూరు | 500 |
| శ్రీ యోగేశ్వర్‌రావు | నర్సరావుపేట | 500 |
| శ్రీమతి ఫ్లోరా దోర్కాస్ | విజయవాడ | 500 |
| శ్రీమతి చోరగుడి కనికరమ్మ | కోలవెన్ను | 500 |
| శ్రీమతి తబిత | పెనమలూరు | 500 |
| శ్రీమతి గ్లోరి పుష్పాంజలి | ఒంగోలు | 500 |
| శ్రీ ఇందుపల్లి గబ్రియేలు దూత | కోలవెన్ను | 200 |
| శ్రీ గబ్రియేలు | గంగూరు | 200 |

## అక్టోబర్ నెల ప్రశ్నలకు జవాబులు:

షోమ్రోను రాజధానిగా పాలింపబడిన ఇశ్రాయేలు రాజ్యము ( ఉత్తర రాజ్యం ) అష్షూరు చేతిలో ఓడిపోయి అంతరించే సంధికాలంలో హోషేయ ప్రవచించాడు.

ఇశ్రాయేలు రాజ్యము ఎఫ్రాయిము పేరుతోను, దావీదు సంతతి పేరుతోను చూపబడింది.

**1. దేశములో ఏమి లేకపోవుట యెహోవా చూచెను?**

**జవాబు: సత్యము, కనికరము, దేవుని గురించిన జ్ఞానము**. హోషేయ 4:1 – ప్రవక్త పెళ్ళాడిన వ్యభిచార స్త్రీతో పోల్చి కడుహీనముగా వర్ణించారు. నా మొదటి ప్రశ్న ఇశ్రాయేలు దేశములో లేకపోయిన లక్షణములు చూపుచున్నవి.

**2. మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును గలతి 6:7, గాని హోషేయలో మూడు రకముల విత్తనములు, మూడు వేర్వేరు పంటలు (కోత) చూచెదము. అవేమిటి?**

**జవాబు:** గాలి – ప్రళయ వాయువు 8:7;
చెడుతనము – పాపము 10:13;
నీతి – ప్రేమ 10:12.

వారు చేయు పనులే వారు విత్తి ,దాని ఫలము పొందియున్నారన్న నా రెండవ ప్రశ్న గాని చేయవలసింది 10:12లో చెప్పబడినట్లు నీతిని విత్తి ప్రేమను పొందుట.

**అక్టోబరు నెల జవాబులు ప్రయత్నించినవారు :**

**శ్రీమతి కొండేటి సులోచనాదేవి (ఒంగోలు)**
**శ్రీమతి టి. క్రిస్టియానమ్మ (నందికొట్కూరు)**
**శ్రీమతి ఎ. సరోజిని (గద్దలగుంట)**
**బ్రదర్ బి. జీవరత్నం (హైదరాబాదు)**
**శ్రీమతి గుత్తికొండ అన్నమ్మ దానియేల్ (నరసరావుపేట)**
**శ్రీమతి బత్తుల ఆనీమేరి (హైదరాబాదు)**

ఇంటర్‌వెల్ లో క్లాసులో నేలమీద కూర్చోగానే అర్జునరావు వచ్చి ప్రక్కన కూర్చున్నాడు. ఓ వారం నుండే నాకు పరిచయము. నా ప్రక్కన కూర్చుని ఏంటి – మా ఇంటి నుండి పరిగెత్తుకొనిపోయావు అన్నాడు . అర్జున నా కంటె చిన్నవానిగా కనిపిస్తాడు కాని నా వయస్సే. అర్జున రావు ముఖంలోకి ఆశ్చర్యంగా చూశాను. మీ ఇల్లు ' ఓలేరు' లో అన్నావుగా అన్నాను.

అది మా అమ్మ నాయనమ్మ గారిల్లు. నా చదువు కోసం ఓలేరు నుండి ఇక్కడ కాపురం పెట్టారు అన్నాడు అర్జునరావు.

నాకు మంచినీళ్ళు ఇచ్చినామె మీ అమ్మా ? అన్నాను భయంగా..

ఔను మా అమ్మే – ఏం అన్నాడు.

మీరేమిట్లు ? అంటె చాకలి అని చెప్పేను. అవి చాకలి వాళ్ళ ఇండ్లేనా అన్నాను.

అలా ఎందుకు చెప్పావు ? అన్నాడు అర్జునరావు.

అలా చెప్పక పోతె చేతిలో నీళ్ళు ఎత్తిపోస్తారని అన్నాను భయంగా..

ఫర్వాలేదులే …భయపడమాక. మాఅమ్మ చాలా మంచిది అన్నాడు.

అప్పటి నుండి మేము చాలా స్నేహంగా మారిపోయాము. అర్జునరావు క్రైస్తవపాలెంలో ఉన్న మా ఇంటికి ఒక్కసారైనా రాలేదు కాని నన్ను అప్పుడప్పుడు వాళ్ళ ఇంటికి తీసికొనివెళ్ళేవాడు. కాని మా స్నేహం ఎక్కువ కాలం సాగలేదు. ఎందుకంటె మా అమ్మకు తెనాలిలోని 'పినపాడు' లో టీచర్‌గా ఉద్యోగం వచ్చింది. నాన్నకి ఇంకా ఉద్యోగం రాలేదు. కుటుంబమంతా పినపాడు వెళ్ళిపోయాము. మమ్మల్ని ఏస్కూలులోను చేర్చలేదు. ఉదయం లేచినప్పటినుండిపొలాలో తిరగటం ' పరిగె ' ఏరుకొని కోమటికొట్లో వడ్లు అమ్మి తినేవి కొనుక్కోనేవాడిని. గండుసూదిని వంచి గాలంలాచేసి చిన్నకాలవలలో చేపలు పట్టి తెచ్చేవాడిని. మా తమ్ముడు నేను రైలు పట్టాల మీద నడుస్తూ తెనాలి స్టేషన్‌కి వచ్చి స్టేషన్ ఎదురుగా అద్దె ఇంట్లో ఉంటున్న మా పెదనాయన కుమార్తె మిల్లెక్క ఇంటికి వచ్చేవారము. మా బావ టిక్కెట్ కలెక్టర్. అప్పుడు సంసారం అనె సినిమా తెనాలిలో నడుస్తుంది. జనం గుంపులు గుంపులుగా వెళ్ళేవారు. టిక్కెట్లు ఇచ్చేకాడ ఓ మహిళ తొక్కిసలాటలో చనిపోయింది. అప్పుడు నాకు సినిమాలెలా ఉంటాయో కూడా తెలియదు.

మూడు నెలలు గడిచాయి. విజయవాడ గుణదలలో మెట్రోపాలిటన్ మిషన్ ఒకటి ఉంది. అక్కడ మా నాన్నకు పాదిరి ఉద్యోగం ఇచ్చారు. ముందు ట్రైనింగ్ కొరకు రావిచర్ల అనే ఊరిలో బెన్హేలయ్యగారి ఇంటిలో మానాన్న తర్ఫీదు పొందాలన్నారు. నేను ఇంటికాడ ఉంటె మా అమ్మను విసికిస్తానని నన్ను వెంటబెట్టుకొని నూజివీడు దగ్గరలోని రావిచర్లకు తీసుకొనివెళ్ళాడు.

బెన్హేలయ్యగారు చాల సాధువు. ఆయన భార్యకూడ అంతే. వారికి ఐదుగురు ఆడపిల్లలు. పెద్దమ్మాయికి 11 సం॥రాలు. ఆ ఊరికి ఉత్తరంగా ఓ కొండ. అంతా రాళ్ళు. రావిచర్ల అనె పదము సరిపోయింది. నేను ఒక్కడినే ఆకొండ దగ్గరకు వెళ్తుండేవాడిని.

ఓ నెల అయిన తరువాత మర్లపూడి అనే గ్రామములో ఓ ఇల్లుకొని అందులో కాపురం ఉండమన్నారు. అక్కడ ఉన్నప్పుడు మా ఇంట్లోకి ఇంకొక అమ్మాయి వచ్చింది. దాంతో మేము ఏడుగురు సంతానమయ్యాము.

మర్లపూడి చిన్నగ్రామము. విజయవాడని బెజవాడ అనెవాళ్ళు. అప్పట్లో వచ్చిన బస్సుల వెనకాల పెద్ద నీళ్ళ డ్రమ్ము , దానిక్రింద బొగ్గుల పొయ్యి. ఆ నీళ్ళు వేడెక్కిన దాక ఆ పొయ్యిని మండించటానికి బస్సు క్లీనర్ ఓ చక్రం వంటిది చేతితో త్రిప్పుతు మండిస్తుంటాడు. నీరు ఆవిరిగా మారిన తరువాత డ్రైవర్ వస్తాడు. ఆ నీటి ఆవిరితో బస్సు నడుస్తుంది.

బస్సు చుట్టు ఏమి ఉండదు. కూర్చోడానికి బగించిన చెక్క బెంచీలు, పైన కప్పు ఉంటుంది. పైకప్పుకు, ప్రయాణికులకు ఆధారంగా కర్రలు ఉంటాయి. బ్రేక్ వేసినప్పుడు పడిపోకుండా పట్టుకుంటారు. తారు రోడ్డు ఎక్కడో ఒకచోట ఉంటది. మిగతావన్ని మట్టిరోడ్లే. బస్ ఎక్కడన్నా ఆగితే రోడ్డుమీది దుమ్మంతా ప్రయాణికుల ముఖాలమీదే ఉంటుంది. బస్ దిగే సమయానికి తల గుడ్డలన్ని ఎర్రమట్టి దుమ్ముతో నిండిఉంటాయి.

మర్రిపూడికి మూడుకిలోమీటర్ల దూరంలో గొల్లపల్లి గ్రామము ఉంది. అక్కడ స్కూలుకు వెళ్ళాలి. ఉదయాన్నే 8 గంటలకు నేను మా అక్క , తమ్ముడు ముగ్గురం మూడు టిఫెన్ బాక్సులలో అన్నం పెట్టుకొని స్కూలు పుస్తకాలు సంచిలో పెట్టుకొని బయలుదేరేవాళ్ళం. దారిలో మరి పదిమంది మాకంటె పెద్దవాళ్ళు కలిసేవాళ్ళు. వెలమదొరల అబ్బాయి గోపాలరావు, కమ్మవారి అబ్బాయి పోతరాజు ప్రసాద్ మమ్ములను ప్రేమగా పలకరించేవారు. పాదిరిగారి పిల్లలు అనేవారు. నేను మా మార్తక్క ఏడో తరగతి, తమ్ముడు జోషి ఆరవ తరగతి అలా సాగింది. మేము ఎప్పుడయినా స్కూలుకు ఆలస్యంగా వస్తే పోతరాజు ప్రసాద్ మాయింటికి వచ్చేవాడు. అతను నా క్లాస్‌మేట్.

అవి స్వతంత్రము వచ్చిన క్రొత్తరోజులు. స్వతంత్రము మనకు రాకముందు అనేకులు తమ పిల్లలకు స్వరాజ్యము అని పేరు పెట్టుకొనేవారు. అలాంటి పేరే పోతరాజు ప్రసాద్ చెల్లెలికి పెట్టారు.

అప్పుడు నాకు 11 సంవత్సరాల వయస్సు. కూరగాయలు తీసుకొని రమ్మని రూపాయిన్నర ఇచ్చి నూజివీడు పంపించింది మా అమ్మ. బస్సులో నూజివీడు వెళ్ళాను. చార్జి ( నాలుగు అణాలు ) పావల. కూరగాయలు అన్ని 1రూపాయి అయ్యాయి. ఇంకా నా దగ్గర నాలుగు అణాలు మిగిలాయి (పావల ). చాలా సంతోషమేసింది. ఇక పావలా మిగిలిందికాదా అని హోటల్‌కి వెళ్ళి రెండు ఇడ్లి, నెయ్యి కారప్పొడితో తిని ఒక కాఫి తాగి బయటకు దర్జాగా వచ్చాను. అప్పుడు గుర్తుకొచ్చింది అసలు విషయం. ఇంటికి వెళ్ళడానికి బస్‌చార్జి పావల ఇప్పుడు లేవు. చేసేదిలేక ఆ కూరగాయల సంచి భుజము మీద పెట్టుకొని నాలుగు మైళ్ళు ( 6 కి.మీ. ) నడచి ఇంటికి వచ్చాను. కాని హోటల్లో తినిన ఇడ్లి – నెయ్యి , కారప్పొడి ఇప్పటికి మరచిపోలేను. ప్రతిరోజు స్కూలుకు మూడున్నర కిలోమీటర్లు నడిచే అలవాటు ఉన్నందున అంతగా బాధపడలేదు.

పెరట్లో బెండకాయల పాదులు తీసి విత్తనాలు పెట్టాను. సొరచెట్టు ఇంటిమీదకు అల్లించాను. అవి కాపుకాసినప్పుడు ఎంత సంతోషించానో. అమ్మ కూరగాయలను కోసి వండినప్పుడు ఎంత సంతోషము.

మా నాన్నను మర్రిపూడి నుండి ఈదరకు మార్చారు. ఇంక నాలుగురోజులలో ప్రయాణమవ్వాలి. ఒక రెండెడ్ల బండిలో సామాన్లు, మరొక బండిలో కుటుంబము కూర్చోవాలి. ఆ రోజు ఉదయం పదిగంటలకు యోహాను అనె స్నేహితుడు వచ్చి తాటి ముంజెలు కోసి ఇస్తాను రా అని పిలిచాడు. ఓ పొడవాటి కర్ర , తాళ్ళు తీసికొని పొలాలలోనికి వెళ్ళాము. అతను తాటిచెట్టు ఎక్కి నాలుగు గెలలు క్రిందకు దించాడు. నేను నా కర్రకు ముందు వెనక వాటిని కట్టి బయలుదేరాము. చెరువుగట్టుకు వచ్చినప్పుడు యోహానుతో నా కండువా చెట్టుదగ్గర మర్చిపోయాను తెచ్చుకుంటాను ఇక్కడే ఉండమని పరిగెత్తుకుంటాపోయాను. కండువా తీసికొనివస్తుంటె దారిలో పెద్దపాము – రోడ్డంత పొడవు – దాని తల పుట్టరంధ్రములో ఉంది.. లోపలికి పోతుంది. ఒక్కసారి ఆగిపోయాను. నా కాళ్ళు నేలకు అంటుకుపోయాయి. గుండె దడతో పెద్దగా కొట్టుకోసాగింది. పాములోపలికి పోయిన తరువాత పరిగెత్తుకొంటు యోహాను దగ్గరకు వచ్చి జరిగింది చెప్పాను. నువ్వేమైన దాని మీద రాయి వేశావా? అన్నాడు.

లేదు – ఎందుకు అన్నాను.

అలా రాయి వేస్తే పాము పగపడుతుంది అన్నాడు. నాకు చాలా భయం వేసింది. పాము తల పుట్టలోపల ఉంది కాదా ? అన్నాను.

అది వాసనను బట్టి వస్తుంది అన్నాడు. ఇద్దరం ఇంటికి వచ్చాము. అంతకు ముందు ఎవరైన దానిమీద రాయి వేసివుంటె అది నేనే వేశానని అనుకోవచ్చు కదా ?

అని ఎన్నెన్నో ఆలోచనలు . రాత్రంతా ఇంట్లో మంచం మీద కూర్చోని పాము ఎటు నుండి వస్తదో అని తనిఖెడుతున్నాను. రాత్రంతా నిద్రపోలేదు.

తెల్లవారింది. ఆ రోజు మధ్యాహ్నం మూడుగంటలకు మా ఇంటి ప్రక్క ఇంటి పెరట్లో అయిదుగురు మగాళ్ళు కర్రలు పట్టుకొని ఓ పామును తరుముతున్నారు. అది నాగుపాము. నేను చూసాను అంటున్నాడు ఓ వ్యక్తి. ఇదిగో ఇటుపోయింది అని ఓ గడ్డివామును చూస్తున్నారు. పాము దొరకలేదు. అది నా కోసమే వచ్చింది అని నమ్మేను. ఆ రెండు రోజులు రాత్రనక పగలనక పాము ఎటునుండి వస్తుందోనని చూస్తు గడిపాను.

మూడవరోజు ఉదయాన్నే రెండు ఎడ్లబండ్ల మీద సామాన్లు సర్ది బయలుదేరాము. కొంతదూరం రోడ్డుమీద ప్రయాణం తర్వాత ఈదర గ్రామానికి అడ్డదారి , అన్ని బండ్లు పొలాలలోనికి తిప్పారు. మధ్యాహ్నం ఒక గంటకు చిన్నపిల్లలకు దప్పిక అవుతుంటె బండ్లు ఆపిచుట్టు ప్రక్కల అన్ని ప్రక్కల వెదకి ఓ దిగుడు బావిలో దిగి మంచినీళ్ళు తెచ్చాడు నాన్న. మరలా ప్రయాణం మొదలయ్యింది. ఒక చోట సామాను ఉన్న బండి తిరగబడింది. అందులో పొదుగుతున్న కోడి – గుడ్ల మీద ఉన్నది. ఆశ్చర్యముగా ఆ కోడి ఉన్న గంప ఓ గుడ్డ మీదకు ఒరిగి ఒక్క గుడ్డుకూడ పగలలేదు. కాని కోడి ఎగిరి పొలాలలోనికి పోయింది. దాని తీసుకొనిరావడానికి అందరు తలా ఓ ప్రక్కకు పోయారు. అది దొరికిన తర్వాత మరలా సామాన్లు సర్దుకొని ప్రయాణమయ్యాము. సాయంకాలం నాలుగు గంటలకు ఈదర గ్రామం చేరాము.

విజయవాడ వెళ్ళాలంటె అయిదుమైళ్ళు నడచి ఆకిరిపల్లి వెళ్ళి బస్సు ఎక్కాలి. నూజివీడు వెళ్ళాలంటె నాలుగు మైళ్ళు పొలాలలో నడవాలి. స్కూలుకు ఆకిరిపల్లి నడచివెళ్ళాలి. ఆకిరిపల్లి హైస్కూలులో మా అక్కను, నన్ను, తమ్ముడిని చేర్చారు. ఉదయం ఏడుగంటలకు టిఫిన్లు సర్దుకొని నడక సాగిస్తే తొమ్మిది గంటలకు స్కూలుకు చేరేవాళ్ళము. దారిలో ఒక గ్రామము కూడా లేదు. రెండు చెరువులు – రెండు మైళ్ళకు ఒకటి ఉన్నాయి. అవి వ్యవసాయమునకు పనికి వచ్చే చెరువులు కాదు. నీళ్ళు ఎర్రగా రక్తం రంగులో ఉండేవి. నడకక వలన అలసిపోయి ఆ ఎర్రని నీళ్ళనే త్రాగేవాళ్ళము. అలా ఓ వారం స్కూలుకు నడిచాము.

ఒంగోలులో ఎబియం హైస్కూలు హెడ్‌మాస్టర్ రవివర్మ గారికి మా నాయన లెటరు వ్రాశాడు. మా ముగ్గురికి స్కూలులో సీట్లుకావాలని. వారు అనుమతిచ్చిన తర్వాత రెండెడ్ల బండిలో పెట్టెలు పెట్టుకొని ఆకిరిపల్లి వచ్చి బస్‌లో బెజవాడ చేరాము. తెలిసిన వారింట్లో సామాన్లు పెట్టి తర్వాత నన్ను మా తమ్ముడిని తీసికొని మాకు చెప్పులు కొనటానికి బజారు తీసికొనివెళ్ళాడు. లాకులవద్ద సంజీవ రెడ్డి గారి విగ్రహం దాటి నడుస్తున్నాము. జన సంచారము ఎక్కువగా ఉన్నది. మా నాయన ముందు వెళ్తున్నాడు. తర్వాత నేను నడన్‌గా నా కుడికాలు మడిమెకు ఏదో స్ప్రింగ్ పట్టుకొన్నట్లుగా అనిపించింది. కాలు వెనక్కు ఎత్తి చూసాను. ఏమి కనిపించలేదు. మరలా నడుద్దామని కాలు మోపితే ఈసారి కుడికాలు గిలకకి ఏదో గుచ్చుకొన్నట్లుగా అనిపించింది. కుడికాలు పైకెత్తి చూస్తే ఏమీ కనిపించలేదు. కాని విపరీతమైన నొప్పి. మా నాన్నను పిలిచాను. ఆయన వచ్చి పాదము చూస్తే ' ఇనుప సీల ' కొంచెం కనిపిస్తుంది. చేతితో లాగితే బయటకు రాలేదు. ప్రక్కనే సైకిల్ షాపు ఉంది. అక్కడ కటింగ్ ప్లేయర్ తెచ్చి గట్టిగా లాగాడు. మూడు అంగుళాల తుప్పుపట్టిన సీల గిలక వరకు గుచ్చుకుంది. రక్తం చాలా తక్కువ వచ్చింది. ప్రక్కన మందుల షాపులో ఏదో మందు తెచ్చి పూసి కట్టుకట్టారు.

పాసింజరు ట్రెన్‌లో కూర్చున్నాము. ఒంగోలు చేరేటప్పటికి మధ్యలో ఏడు స్టేషన్‌లలో స్టీము కొరకు నీళ్ళు పట్టారు. రైలు ఇంజన్ లో ముందుభాగము బొగ్గుతో మండే పొయ్యి ఉంటుంది. వెనుక భాగము బొగ్గు టన్నుల కొద్ది ఉంటుంది. ఆ బొగ్గును పొయ్యిలో వెయ్యడానికి ఒక ఫైర్‌మెన్ ఎప్పుడు పనిచేస్తూంటాడు. అలా బొగ్గు పొయ్యిలో ఎక్కువగా వేసినప్పుడు ఇంజన్ ముందు భాగములోని పొగ గొట్టాము ద్వారా బొగ్గు చూర్ణము ఆకాశంలోకి పొగలాగ ఎగిరి వెనక వస్తున్న ప్రయాణికుల పెట్టెల మీదకు వస్తుంది. అప్పుడు

ప్రయాణీకుల వస్త్రాలు ముఖ్యంగా కండ్లలో పడ్డ బొగ్గునలుసులతో ఎంత ఇబ్బందో చెప్పలేము.

రాత్రి 8 గంటలకు ఒంగోలు స్టేషన్ చేరాము. స్టేషన్‌కి మా పెద్దనాయన పెద్ద కుమారుడు నాగభూషణం వచ్చాడు. స్టేషన్‌కి పావు కిలోమీటరు దూరంలోనే మా ఇల్లు.

ఎప్పుడో 11 సంవత్సరాల క్రితం ఒంగోలు వదలి వెళ్ళిన మేము మరలా ఇప్పుడు వచ్చాము. మా పెద్దక్క రత్నకుమారి మా నలుగురిని చూసుకుంటు ఉన్నది.

ఏబియం హైస్కూలు చాలా పెద్దది. పెద్ద కాంపౌండ్ ఆడుకోవటానికి విశాలమయిన స్థలము నిండా రకరకాల ఆటలాడుకొనే స్థంభాలు. అక్కడ చెప్పలేని వ్రాయలేని వసతులు ఉన్నాయి. హైస్కూలు బిల్డింగు అంత అందమైన పెద్ద బిల్డింగ్ ఇంతవరకు ఆంధ్రాలోనే కాదు భారతదేశములోనే కాదు కాదు అమెరికాలో కూడా లేదని గట్టిగా చెప్పగలను.

ఆ స్కూలులో టీచర్లు అందరూ ఆరడగుల ఆజానుభాహులు. అందరు ఫుల్ సూట్ వేసికొని ఉన్నారు. రెండవ గంట కొటిన తర్వాత హైస్కూలు ఆవరణలో ఓమూల ఉన్న పెద్ద ఇంటిలోనుండి హెడ్ మాస్టార్ బయలు దేరుతుంటే చూసాను. ఈ హైస్కూలు బిల్డినిగ్ ఎంత హుందాగా ఉన్నదో అంత అందంగాను , హుందాగాను ఉన్నారు. ఆయనే రవివర్మ గారు. హైస్కూలు బిల్డింగ్‌లో పై అంతస్తులో పెద్దహాలు అది ప్రార్థన హాలు. క్లాసుల వారిగా కూర్చున్నాము. ప్రతిరోజు ఒక మాస్టారు బైబిల్ వాకcs&ఖ్కియము చెప్పి ప్రార్థన చేసిన తరువాత హెడ్‌మాస్టారు లేచి క్లాసుల వారిగా పిలుస్తుంటే మేము లేచి మా క్లాసులకు వెళ్ళాము. అటువంటి పద్ధతి ప్రపంచములో అంతే ఆహ్లాదకరముగా ఉంటుందా ? అని ఈనాటికి నాకు అనిపిస్తుంది. ఎందుకంటె అటువంటి పద్ధతి చాలా తక్కువ అందులోను ఆ స్కూలులో చదవడం ఓ భాగ్యము. ఇప్పటి తరము పిల్లలకుగాని , పంతుల్లకు గాని , ప్రజలకు గాని ఊహకందనిది.

హైస్కూలుకు తూర్పున రైల్వేస్టేషన్. అయినా స్కూలు వాతావరణంకు ఎటవంటి ఇబ్బంది లేదు. హైస్కూలు కాంపౌండ్ చాలా పెద్దది. స్కూలు ఆవరణంలో ఎక్కడ ఒక్క కాగితం ముక్క కూడా కనిపించదు. స్కూలు కాంపౌండులో మొత్తం నాలుగు బావులున్నాయి. వాడుకలో ఉన్నవి రెండు. స్కూలు ఆవరణలో తూర్పున ఓ మూలలో చాల సమాధులు అవన్నీ యుద్ధంలో చనిపోయిన సైనికులవని చెప్పారు. పూర్వం ఈ హైస్కూలు కాలేజి. ఇప్పుడు స్కూలుకే సరిపోక హైస్కూలు వరకే పరిమితి అయింది. హైస్కూలు ప్రొఫెసర్ గారి ఇల్లు. పెద్ద భవనంలో దక్షిణంగా ఉండేది. ఇప్పుడు అది కూడా స్కూలు క్రిందకి మారింది.

అమెరికన్ బాప్టిస్ట్ మిషన్ హైస్కూల్ దానిని దూరం నుండి చూచినా అదృష్టమే దానిలో చదవటం ఎంత భాగ్యము. దేవుని ప్రేమించటం అంటె ఆయన చేసిన సృష్టిని ప్రేమించడం . దేవుని గురించి ఆలోచించేవారు దేవుని పేరుమీద కట్టబడిన కట్టడాలను కూడ ప్రేమిస్తారు. హైస్కూలు చుట్టూ వేపచెట్లు ఉన్నాయి. అవి ఎంతో ఆరోగ్యకరమైనవి.

ఎన్నికల కొరకు గుంటూరు నునిడి వచ్చిన రిజర్వు పోలీసు వారికి రెండు రోజులు ఆతిధ్యముగా స్కూలును సెలవు దినాలలో వారికి నివాసముగా ఇచ్చారు. స్కూలు తెరచిన తర్వాత ఉదయము ప్రార్థన ముగిసిన తర్వాత హెడ్‌మాస్టార్ రవివర్మగారు పది నిమిషాలు పోలీస్ వారికి హైస్కూలు ఇచ్చినందుకు బాధపడ్డాడు. ఒక విధంగా చెప్పాలంటె దు:ఖ పడ్డాడు. కాంపౌండ్‌లోని వేపచెట్లను పోలీస్ వారు విరిచి పాడుచేసారని చెప్పారు.

చెట్లు తమ కొరకు ఏమి చేసుకోవు. చెట్లు మానవుల కొరకు అవిశ్రాంతముగా కష్టపడతాయి. మనం మానవులము . మనకొరకే గాక గాలి పీల్చే ప్రతి ఒక్క ప్రాణికి అవసరమైన ప్రాణవాయువును చెట్లు తయారు చేసి విడుదల చేస్తుంటాయి. మనం విడిచే కార్బన్ డై ఆక్సైడ్ వాయువుతో భూమి నింపబడకుండా చెట్లు దానిని పీల్చుకుంటాయి. వాటి భద్రతకు మనం హానికలిగిస్తే వాటిని పెంచి పోషిస్తున్న దేవుడు చూస్తు ఊరుకోడు అన్నాడు.

ఏ చెట్టు ఆకునయినా సరే అనవసరంగా తృంచే వారికి దేవుని శిక్ష వస్తుంది అన్నాడు.

# మలాకి

ఇశ్రాయేలు ప్రవక్తలందరిలో మలాకి ఆఖరివాడని ఘంటాపదముగా చెప్పవచ్చును. జకర్యా, హగ్గయి అనె ప్రవక్తల కాలంలో జీవించాడు. వారి కాలములో కట్టబడిన దేవాలయమును వారి ఎదురుగానే ఉండినది. నెహెమ్యాకి సమకాలీకుడని కొందరు అంటారు. మరికొందరు మలాకి ఎవరోకాదు నెహెమ్యాను మలాకి అనె పేరుతో పిలిచారంటారు.

ఏమయినా ఇతను తన పేరును గుప్తంగా ఉంచాడని..లేక ఇతని తదనంతర కాలములో ఈ గ్రంధమును చేర్చిన వారు పేరు మార్చియుండవచ్చునని అంటారు. అయితే ఇతను తన కాలములోని యాజకులను ప్రజలను తీక్షణముగా విమర్శించాడు.

పాత నిబంధన గ్రంధములో ఆఖరిదయిన ముప్పది తొమ్మిదవ పుస్తకముగా మలాకి నమోదు చేయబడింది.

ఇతని ప్రవచనాలు యూదులు బబులోను చెరనుండి యెరూషలేము తిరిగి వచ్చిన తర్వాత విషయాలను మనకు తెలియబరుస్తుంటాయి. యూదా పట్టణం ఇంక పారసీకుల ( పర్షియన్స్ ) పరిపాలనలో ఉన్నది. అప్పటికే నిలిచిపోయిన బలి తిరిగి ప్రారంభమైనది. ఇది సుమారు క్రీ.పూ. 450 లో జరిగి ఉండవచ్చును. లేక నెహెమ్యా బబులోనుకు తిరిగి వెళ్ళి మరల యెరూషలేమునకు వచ్చే సమయంలో ఇతని ప్రవచనములు చెప్పబడినవని చెప్పవచ్చు

ఎజ్రా, నెహెమ్యాల కాలమందు ప్రారంభములో ఇశ్రాయేలీయులకు కలిగిన ఉజ్జీవము చల్లారి పోయినపుడు ఇతని ప్రవచనములు దేవుని తరపున పలుకబడిన మాటలవలె ఉంటాయి.

దేవుడు తండ్రి అయిన యెడల ఆయనకు చెందవలసిన ఘనత ఏమయినది అని ప్రశ్నించాడు. దేవుని కొరకు తీసికొని రాబడిన అర్పణలను , అర్పించే సమయములో త్రోసివేయబడిన అర్పణలను యాజకులు స్వీకరించటము. బలిపీఠమును గౌరవించడములో ప్రజల ప్రవర్తనను ఖండించాడు. దేవుడు ఘనమైన మహారాజు అని గుర్తు చేశాడు.

దేవునికి నైవేద్యము చేసేటప్పుడు ఏడ్పుతోను, కన్నీళ్ళతోను అర్పిస్తున్నారు. కనుక ఆయన వాటిని అంగీకరించడు అన్నాడు.

యవ్వనకాలములో పెండ్లి చేసికొని భార్యను విడనాడటం దేవునికి వ్యతిరేకము..కొందరు యూదామత ప్రవిష్ఠులు అన్యస్త్రీలను వివాహము చేసికొనిన వారు వారి భార్యలను విడిచి పెట్టాలని గగ్గోలు పెడుతున్నారు. కాని భార్యలను పెండ్లి చేసికొనిన వాడు ఆమెను విడిచిపెట్టటం దేవుడు ఖండిస్తున్నాడని చెప్పెను.

దేవుడు మానవుల కిచ్చిన పదిఆజ్ఞలలో దొంగిలకూడదు అని వ్రాయబడియున్నది. అయినా దశమ భాగములు , ప్రతిష్ఠార్పణలను ఇవ్వకపోవడం దొంగిలించడంతో సమాన నేరం క్రిందకు వస్తుంది.

ఇశ్రాయేలీయులలో బీదలు ఎందుకున్నారు. దేవుని బిడ్డలయిన ప్రజలు ఎందుకు ఆర్ధిక ఇబ్బందులలో ఉన్నారు. నా యొద్ద దొంగిలుతునే ఉన్నారు. అందువలన శాపగ్రస్తులై పోయారు. దేవుని మందిరములోనికి రావలసిన వన్నీ తీసికొని వచ్చి నన్ను శోధించమని దేవుడు సెలవిస్తున్నట్లు చెప్పాడు. అప్పుడు పట్టజాలనంత విస్తారముగా దీవెనలు క్రుమ్మరించబడునని చెప్పాడు.

తండ్రి తనను సేవించు కుమారుని కనికరించునట్లు నేను వారిని కనికరింతునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు అని మలాకి చెప్పాడు.

# బేర్ హాస్పటల్ - శతాబ్ది ఉత్సవం - చిక్కాల ఫ్రెడరిక్ నతనయేల్

1863 నవంబర్ 1వ తారీకున అమెరికాలోని ఒహాయోలో కుమారి మేరి బేర్ జన్మించారు. 1894లో యం.డి. చేసి ఒక సంవత్సరం అక్కడ పనిచేసి లూథరన్ మిషన్ తరపున గుంటూరు కుగ్లర్ ఆసుపత్రిలో పనిచేస్తున్న డా॥ కుమారి కుగ్లర్‌తో కలిసి వైద్యసేవలందిచుటకు 32సం॥ల వయస్సులో 1895 డిసెంబర్ 15న గుంటూరు వచ్చారు.

ఆ రోజుల్లో అమెరికా నుండి ఇండియా రావడానికి ఓడ ప్రయాణం ఐదు నెలలు ఉంటుంది. అయినప్పటికీ అది అపాయకరమైన ప్రయాణమే. 19వ శతాబ్ధిలో ఇండియాకు వచ్చిన మిషనెరీలలో తిరిగి వెళ్ళినవారు 75% మాత్రమే. మిగిలిన వారిలో 25% ఇక్కడి వాతావరణం పరిస్థితులు అనుకూలించక ఇక్కడే చనిపోయి పాతిపెట్ట బడ్డారు. 19వ శతాబ్ధంలో ఇక్కడ ప్రయాణ సాధనాలు కేవలం ఒంటెద్దు బండ్లు మాత్రమే.

1874లో హైదరాబాదులో క్రైస్తవ మిషన్ స్థాపించాలని క్యాంప్‌బెల్ దొరతో కలిసి డా॥ క్లౌ రెండు ఎడ్ల బండ్లలో ఒంగోలు నుండి డిసెంబర్ 7వ తారీఖున బయలుదేరి 13 తారీఖున సికింద్రాబాద్ చేరారు. పదహారు రోజులు ఎడ్లబండి మీద ప్రయాణం చేశారు. 1895లో బేకర్ దొర నెల్లూరు నుండి రెండెడ్ల బండి మీద 8 మంది కూలీలను వెంటబెట్టుకొని నాలుగు నదులు దాటి ఆరు రోజులు ప్రయాణంచేసి ఒంగోలు వచ్చారు. ఈ విషయాలన్నీ తెలిసి - యేసు ప్రభువు నామములో ఆయన సేవకై సమర్పించుకున్న వారు మాత్రమే అమెరికా వదలి ఇతర దేశాలలో సేవ చేశారు. కుమారి మేరి బేయర్ వివాహము చేసికొనకుండా చివరి వరకు ఈ దేశములో వైద్యసేవ నందించారు.

గుంటూరు కుగ్లర్ ఆసుపత్రిలో 1909 వరకు వైద్యసేవ చేసి చీరాల చుట్టుప్రక్కల గ్రామాలలో కడుబీద వారికి వైద్యసేవలందించడానికి చీరాల వచ్చి సెయింట్ మార్క్ చర్చి కాంపౌండ్‌లో రెండు పూరిపాకలు వేసి వైద్యసేవ ప్రారంభించారు. వారి సేవలు గుర్తించిన నాటి గుంటూరు కలెక్టరు 29 ఎకరాలు ఆసుపత్రి కొరకు ఇచ్చారు, అయితే ఆ ఆసుపత్రి మెయిన్ రోడ్డుకు దూరంగా ఉంది. అమెరికన్ ఇవాంజలికల్ లూథరన్ మిషన్ ఆసుపత్రి అని దానికి పేరు పెట్టారు. 1920 నాటికి 200 మంది ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు.

1912లో మెయిన్ బిల్డింగ్ కట్టడం ప్రారంభించి 1924లో ముగించారు. ఎండాకాలం ప్రారంభమైనప్పుడు చుట్టుప్రక్కల నివసించే మిషనరీలందరు ఊటీకాని, కొడైకెనాల్ కాని వెళ్ళి మూడు నెలలు ఉండి తిరిగి వారి వారి పరిచర్య ప్రాంతాలకు వచ్చేవారు. ఆ సంవత్సరం ఊటుకూరి కోటయ్యగారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బేరమ్మ ఆ పరిస్థితుల్లో కోటయ్యగారిని వదలి శీతలకొండలకు వెళ్ళకుండా ఎండాకాలమంతా అతనికి వైద్యము చేసి స్వస్థత కలిగించినది. అందుకు కృతజ్ఞతగా కోటయ్య – ఆసుపత్రికి మెయిన్ రోడ్డుకు మధ్య తనకున్న 7 ఎకరాల భూమిని ఆసుపత్రికి దానం చేశారు. ఆ ఆసుపత్రిని మిషన్ ఆసుపత్రి అనేవారు.

* * *

1863లో బేరమ్మ జన్మించినప్పుడు ఆమె జీవితాన్ని నిర్దేశించిన దేవుడు ఇక్కడ ఈ దేశంలో గుంటూరు జిల్లా తెనాలి మండలం మోపర్రు అనే గ్రామంలో నివసిస్తున్న చిక్కాల నతానియేలును, అన్నమ్మగార్లను తన సేవకై ఏర్పరచుకున్నాడు. నతానియేలుగారు ఇవాంజలిస్టుగా పనిచేశారు. వారికి ఇద్దరు మగపిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు.

1918లో నతనియేలుగారు పరమపదించారు. ఇది ఎంతో విషాదకరమాన బిషయం. అయితే ఇది దేవుని చిత్తము. ఆయనను ప్రభువు తన దగ్గరకు పిలువకుంటే ఈనాడు ఈ బేర్ ఆసుపత్రి కథ ఇలావుండేది కాదు.

బేరమ్మ చీరాలలో ఆసుపత్రి నడిపిస్తూ విధవరాండ్రకు ఒక ఆశ్రయము , ఆసుపత్రిలో ప్రసవించి బిడ్డలను వదలి వెళ్ళిపోయిన బిడ్డల కొరకు ఒక శరణాలయము నడిపించేవారు. నతానియేలు గారు మరణించిన తరువాత ఆయన భార్య అన్నమ్మకారు తన నలుగురు పిల్లలచో చీరాల వచ్చి శరణాలయములో పనిచేయ ప్రారంభించారు. చీరాలలోనే ఆమె సహోదరుడు పేర్లి మత్తయిగారు ఐ.యల్.టి.డిలో కాంట్రాక్టర్‌గా ఉన్నాడు. ఆయనకు ఒక కుమార్తె జెన్నెమ్మగారు. అన్నమ్మగారు పెద్ద కుమారుడు ప్రియానందం బేర్ కాంపౌండ్‌లోనే ఉంటు చీరాలలో చదివి కంపౌండర్ కోర్సు చదవడానికి రాయవెల్లూరు వెళ్ళి వచ్చిన తరువాత 1930లో జెన్నెమ్మ గారిని వివాహం చేసుకున్నాడు. జెన్నెమ్మగారు చీరాల బేర్ కాంపౌండ్‌లో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా , ప్రియానందంగారు కంపౌండర్‌గా పనిచేయసాగారు.

ప్రియానందం, జెన్నెమ్మగార్లు తమ పెద్దకుమారునికి తండ్రిగారి పేరు నతానియేలు మరియు లూథరన్ మిషన్ మొదటి మిషనరీ ఫ్రెడరిక్‌గారి పేరు కలిసి వచ్చేటట్లు నతానియేల్ ఫ్రెడరిక్ అని పేరు పెట్టారు.

డా॥ నతానియేల్ ఫ్రెడరిక్ గారు 1933 జూన్ 27న బేర్ కాంపౌండ్‌లో జన్మించారు.

1934లో బేరమ్మ పదవీ విరమణ చేసి రెంటచింతలలో సేవచేశారు. 1942లో గుంటూరులో పరమ పదించారు. గుంటూరులోనే భూస్థాపితం చేయబడ్డారు. ఆమె శిలావిగ్రహం ఏర్పాటుచేయాలని చీరాలప్రజలు పట్టుబట్టారు అయితే అది విగ్రహారాధన క్రిందికి వస్తుందని ఎ.యల్.సి.సి వారు వద్దన్నారు. 1944 లో చీరాల మిషన్ హాస్పటల్‌ని బేర్ క్రిస్టియన్ హాస్పటల్ అని పేరు మార్చారు. 1957 నుండి 1977 వరకు మణి ఆర్గనైజేషన్ వారు రోటరి క్లబ్ వారు సహాయంతో నడిపించారు. తరువాత ఎయల్‌సిసి వారు కోంతకాలం నడిపించి 1990లో దానిని మూసివేశారు.

నతానియేల్ కాంపౌండ్‌లోనే ఎలిమెంటరి స్కూల్లో మూడవ తరగతి వరకు చదివి, నాలుగైదు తరగతులు గుంటూరు నగరం పాలెంలోని స్టాల్ గరల్స్ స్కూల్లో చదివి, ఫస్ట్‌ఫాం నుండి ఫోర్త్‌ఫారం వరకు యు.యల్.సి.యం హైస్కూల్లో చదివారు. ఫిఫ్త్‌ఫాం నుండి యస్.యస్.యల్.సి వరకు చీరాల నూనె రంగనాయకులు మరియు పానకాలు హైస్కూల్లో చదివి 1949 నుండి51 వరకు గుంటూరు ఎ.సి.కాలేజిలో ఇంటర్ చదివారు. 51 - 53 వరకు హయ్యర్ హాల్లో ఉండి బి.యస్సీ చదివారు. చిన్నప్పటి నుండి తన తల్లిదండ్రులు పిల్లలను దైవభక్తిలో పెంచారు. ఫ్రెడరిక్ గారి తల్లి ప్రతిరోజూ కుటుంబ ప్రార్థన జరిపేది. వారి చిన్నాయన సి.యం. దేవదానంగారు ఆంధ్రక్రైస్తవ కళాశాల ఆవరణలోనే కాపురముండేవారు. ఆయన స్టూడెంట్ క్రిస్టియన్ మూవ్‌మెంట్‌లో ఫ్రెడరిక్‌గారు పాల్గొనేటట్లు దోహదపడ్డారు.

ఎ.సి.కాలేజిలో యన్.ఐజక్ గారు బైబిలు క్లాసులు తీసుకొనినందున ఫ్రెడరిక్‌గారు ఆత్మీయజీవితంలో ఎంతో ఎదిగారు. గుంటూరులోని సెయింట్ మాథ్యూ చర్చి వారి సహవాసంలో సువార్త సేవకు ప్రోత్సహించబడ్డారు.

తరువాత ఒక సంవత్సరం అన్‌ట్రైన్డ్ టీచర్‌గా చీరాల యన్.ఆర్.పి మున్సిపల్ హైస్కూల్‌లో పనిచేశారు. 1954 - 56 వరకు బిర్లాగారి జన్మస్థలమైన ఫిలానిలోని బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజిలో యం.ఎస్సీ. చదివారు. 1956 - 77 వరకు ఆంధ్రక్రిస్టియన్ కళాశాలలో జూవాలజీ లెక్చరర్‌గా పనిచేసి హెడ్‌ఆఫ్‌ది డిపార్ట్‌మెంట్‌గా రిటైరయ్యారు.

1961లో ఫ్రెడరిక్ గారికి వారి మేనమామ కుమార్తె లలితాబాయితో వివాహమైంది. ఆమె రాయవెల్లూరు లో యం.బి.బి.యస్ చదివి హౌస్‌సర్జన్‌గా చేస్తున్నారు. ఆమెకు మొదటి అపాయింట్‌మెంట్ గుంటూరులోని కుగ్లర్ ఆసుపత్రిలో ఇచ్చారు. 1964లో వీరికి కుమార్తె రోమితా జన్మించింది. మెత్తం ఇద్దరు ఆడపిల్లలు, ఇద్దరు మగపిల్లలను దేవుడు బహుమానంగా ఇచ్చారు. ఆంధ్ర క్రైస్తవ కాళాశాలలో హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్‌గా పనిచేస్తూన్ కాలేజి అనుబంధ హాస్టల్స్ - ఉల్ఫ్ హాల్, హయ్యర్ హాల్, గన్‌హాల్ మూడింటికి వార్డన్‌గా ఉన్నారు. కాలేజి యన్.సి.సి లో అనేక హోదాలలో పనితేసి మేజర్‌గా ముగించారు.

1977లో ఎడ్యుకేషన్ లీవ్ పెట్టి ప్రపంచంలో మొట్టమొదటి బైపాస్ ఆపరేషన్ చేసిన " క్లీవ్‌ల్యాండ్ క్లినికల్ కేన్సర్ రీసెర్చి సెంటర్ " క్లీవ్‌ల్యాండ్, ఒహియో , అమెరికా లో పి. హెచ్.డి. చేశారు. 1992 – 2004 వరకు యమరీ యూనివర్సిటీ అట్లాంటా, జార్జియాలో ఎయిడ్స్ రీసెర్చ్ చేశారు.

అమెరికాలోనే కుటుంబం స్థిరపడిపోయింది. భారతదేశంతో ఎక్కువ సంబంధాలు లేవు. 2003లో తన రెండవ కుమారుడు ప్రవీణ్ వివాహము నిమిత్తము చీరాల వచ్చారు. శ్రీ డిడ్ల ఫ్రెడరిక్ గారు , సాధు ప్రసాదరావుగారు, సెయింట్ లూక్ చర్చివద్ద ఫ్రెడరిక్ గారిని కలిసి మాట్లాడారు. ఆంధ్రాలో మిషన్ హాస్పిటల్స్ చాలా వరకు గవర్నమెంటు ఆధీనంలోకి పోయినందున ఇప్పుడు బేర్ ఆసుపత్రిని ఎవరో ఒకరు త్యాగపూరితమైన మనస్సుతో నడిపించకపోతే గవర్నమెంటు ఆధీనంలోకి పోతుందని .. మీ ఇంట్లో అందరూ డాక్టర్లే – భార్య, పెద్దకుమార్తె, రెండవ కోడలు, మీ ఇంట్లోనే డాక్టర్లు ఉన్నారు మీరు ఈ కార్యక్రమం చేపట్టాలన్నారు. ఫ్రెడరిక్ గారు ఆలోచిస్తానని చెప్పి అమెరికా వెళ్ళి అక్కడ కొందరితో ఈ విషయం గురించి చెప్తే నీకేమైనా పిచ్చి పట్టిందా ? అన్నారు. అయితే కొందరు క్రైస్తవులు , క్రైస్తవేత్తరులు కలిసి ప్రోత్సహించి 2005 లో చిక్కాల ఛారిటబుల్ ట్రస్ట్‌ను స్థాపించి అమెరికన్ ఇవాంజలికల్ లూథరన్ చర్చి వారి వద్ద లైసెన్స్ పొంది చీరాల ఆసుపత్రిని పునరుద్ధరించారు. తరువాత ఓ.పి. బిల్డింగ్‌ని బాగుచేసి 2006 మే 7న ఔట్‌పేషెంట్ డిపార్ట్‌మెంట్ పని ప్రారంభించారు. 50 మంది ఇన్‌పేషెంట్స్ చేరారు. ఫుల్‌టైమ్ పనివారిగా ముగ్గురు డాక్టర్లు పనిచేస్తుండగా ఇద్దరు విజిటింగ్ డాక్టర్లు పనిచేస్తున్నారు.

30 కెవి జనరేటర్ ద్వారా ఎడతెరిపి లేని విద్యుత్ ప్రసారంజరుగుతుంది. ఆసుపత్రి పున:ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు 1,10,000 మంది వైద్యసేవలు పొందారు. వీరిలో 1500 మంది ఇన్ పేషెంట్స్ గా చేరారు. 75,000 మంది ఉచిత వైద్యం పొందారు. ఇప్పటి వరకు జరిగిన అన్ని ఆపరేషన్లు విజయవంతమైనాయి.

ఉచిత వైద్యసేవలందించు నిమిత్తము ఆసుపత్రి సిబ్బంది చీరాల చుట్టుప్రక్కల గ్రామాలను దర్శించి ప్రత్యేకమైన క్యాంపులు నడిపారు. బీదలైన వ్యాధిగ్రస్తులకు యేసుప్రభువు నామమున సేవలందించటమే ప్రధాన కర్తవ్యముగా నేటి పరిచర్య జరిపించబడుచున్నది.

డా॥లలితమ్మగారు స్టూడెంటుగా రాయవెల్లూరులో చేరి 50 సం॥లు పూర్తయిన సంధర్భమున అప్పుడు ఆమెతో చదివిన వారందరు ఫిఫ్టీ ఇయర్స్ రీ యూనియన్ ఆఫ్ 1955 బ్యాచ్ వేడుకలు ఏర్పాటుచేసుకోగా దానికి ఫ్రెడరిక్ గారు హాజరయ్యారు. అప్పుడు రాయవెల్లూరు ఆసుపత్రి వారితో చీరాల భేర్ ఆసుపత్రి సంగతి ప్రస్థావించగా వారు కొంత సహాయమందిస్తామన్నారు. తరువాత అమెరికా వెళ్ళి తాము హాజరయ్యే చర్చి వారితో సంప్రదించితే వారు ప్రొత్సాహకరంగా మాట్లాడారు. అక్కడే చీరాల మెడికల్ ఎడ్యుకేషన్ ఛారిటబుల్ ట్రస్ట్ ఇన్‌కార్పోరేషన్ స్థాపించారు. స్నేహితులు బంధువులు అందరు దానికి సహకరించారు.

ఫ్రెడరిక్‌గారు అట్లాంటా తెలుగు క్రైస్తవ సమావేశమును 1995లో ప్రారంభించి దానికి ప్రెసిడెంట్‌గా ఉన్నాడు. చీరాలలో బేర్ ఆసుపత్రి తిరిగి ప్రారంభించిన తరువాత వారికి ప్రభువు ఇచ్చిన దర్శనము నెరవేరుటలో ఎదురైన అనేక ఇబ్బందులు ప్రభువే తొలగించాడు.

ట్యాబర్నికల్ స్కూల్ ఆఫ్ ఇవాంజలిజమ్‌ను ప్రారంభించి దానిని ఆంధ్రప్రదేశ్ బైబిల్ కాలేజికి అనుసంధానించాడు. ఈ విధంగా సువార్తసేవ ప్రారంభ మైనది. బైబిల్ సొసైటివారు చీరాల ఏరియా ప్రెసిడెంటుగా ఫ్రెడరిక్ గారిని నియమించారు.

ప్రస్తుతము ఈ వంద సంవత్సరము వేడుకలు జరుగుచున్నవి. ప్రేరేపణ కలిగినవారు డా॥ ఫ్రెడరిక్ లేదా లలితా చిక్కాల వారిని సంప్రదించగలరు. వీరు చిక్కాల ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్న ప్రియా ఆర్ఫనేజ్, సరోజిని సూయింగ్ స్కూల్, వీధి పిల్లల కొరకు ఏర్పడిన కమల డెవలప్‌మెంట్ క్లబ్ విషయాలకొరకై 08594-236984 ద్వారా సంప్రదించగలరు.

మీ ప్రార్థన సహకారము కోరుచున్నాము.

# అతిపెద్ద ధాన్యపు గింజ

– లియో టాల్‌స్టాయ్

కొండలలో లోయలలో ఆడుకుంటున్న పిల్లలకు మధ్యలో చీలినట్లుగా కనిపిస్తున్న ఓ కోడిగ్రుడ్డు వంటి ఆకారమున్న వస్తువు దొరికింది. ఆ దారిన పోతున్న ఓ బాటసారి దానిని ఒక రూపాయికి పిల్లల దగ్గర నుండి కొని ఆ దేశపు రాజుగారికి అమ్మివేశాడు.

అది ఏమిటో తెలుసుకోవాలనే ఇచ్ఛతో ఆరోజు దానిని తన సంస్థానములోని జ్ఞానులను పిలిపించి , వారికి చూపించి ఇది ఏ రకమైన వస్తువో తెలిసికొమ్మన్నాడు. వారు ఆలోచించి ఆలోచించినా తలాతోక తెలియలేదు. దానిని ఓ కిటికీ మీద ఉంచితే ఓ కోడిపెట్ట వచ్చి దానిని పొడిచి రంధ్రము చేసింది అప్పుడు అక్కడున్నవారందరికి అది ఓ రకమైన గింజ అని తెలిసింది. వారు వచ్చి అది ఓ రకమైన ధాన్యపు గింజ అని చెప్పారు. అప్పుడు రాజుగారు చాలా ఆశ్చర్యపోయి – అటు వంటి ధాన్యమును ఎప్పుడు , ఎక్కడ పండించారో ఆ జ్ఞానులను తెలుసుకోమన్నాడు.

ఆ జ్ఞానులు తమ పుస్తకాలు పరిశోధించిన కనుగొనలేకపోయారు. వారు రాజుగారి దగ్గరకు వచ్చి – మేమేమి కనుగొనలేకపోయాము , మా గ్రంధాలలో దీని విషయం ఏమీ వ్రాయబడలేదని అన్నారు.కనుక మీరు వ్యవసాయము చేసే రైతులను అడిగితే వారు వారి పితరుల ద్వారా ఇటువంటి గింజలను గూర్చిన సమాచారము ఏదైనా ఇటువంటిది తిన్నారేమో తెలుస్తుంది అన్నారు.

కాబట్టి రాజు తన సేవకులలో బాగా వయస్సు ముదిరిన రైతును ఒకరిని వెదకితెమ్మన్నారు. ఆ సేవకులు అటువంటి వ్యక్తిని వెదకి రాజువద్దకు తెచ్చారు. అతను చాలావృద్ధుడై వంగిపోయి పళ్ళు ఊడిపోయి , రెండు కర్రలు చంకల క్రింద పెట్టుకొని నిదానంగా రాజు వద్దకు వచ్చాడు. రాజు ఆ విత్తనమును అతనికి చూపించాడు. అతని చూపు సరిగా లేదు అందువలన తనచేతిలోనికి తీసికొని వ్రేళ్ళతో తడిమి చూశాడు. పెద్దాయన ఇటువంటి గింజలను నువ్వెప్పుడైన చూశావా? అని రాజు అడిగాడు. దానిని ఎప్పుడైన కొన్నావా? లేక నీ పొలంలో పండించావా ?అని అడిగాడు. ఆ ముసలి వానికి రాజు మాటలు వినబడనంత చెవుడు. అయినా అతికష్టం మీద అర్థం చేసుకున్నాడు. నేను ఇటువంటి గింజలను ఎన్నడు చూడలేదు. కొనలేదు. పొలంలో చల్లలేదు రాజా. నేను వ్యవసాయము చేసినప్పుడు గింజలు ఇప్పుడున్నట్లుగానే ఉండేవి అన్నాడు. అయితే మా తండ్రిని మీరు అడగండి ఒకవేళ ఆయన ఇటువంటి గింజల గురించి విని ఉండవచ్చును అన్నాడు. వెంటనే రాజు అతని తండ్రిని తీసికొని రమ్మని పనివారిని పంపించాడు .

అతను చంకలో ఒక కర్రమాత్రం పోటీగా పెట్టుకొని నడుస్తూ వచ్చాడు. రాజు అతనికి ఆ గింజను ఇచ్చాడు. అతను ఆ గింజను తీసికొని జాగ్రత్తగా చూసాడు. ఈ గింజలు ఎక్కడ పండించారో నీవు చెప్పగలవా? నీ వెప్పుడైనా ఇటువంటివి కొన్నావా? ఎప్పుడైనా నీ పొలములో పండించావా? అని అడిగాడు రాజు. అతనికి కొంచెం చెవుడు ఉండినా తన కుమారుని కంటే తక్కువ చెవుడు. అతను రాజుతో – నా పొలములో ఇటువంటి గింజలను నేనెప్పుడు ప్డించలేదు. నేనెప్పుడు వీటిని కొనలేదు. మా రోజులలో డబ్బు అనే మాట వాడుకలో లేదు. ప్రతి ఒక్కరు ఏదో ఒక పంట పండించేవారు ఏదైనా అవసరమొస్తే పంచుకొనేవారు. ఇటువంటి ధాన్యము ఎక్కడ పండుతున్నదో నాకు తెలియదు. మా ధాన్యము మా రోజుల్లో ఇప్పటి ధాన్యము కంటే పెద్దదిగాను ఎక్కువ పిండిని ఇచ్చేది. అయితే ఇటువంటి గింజను నేనెప్పుడు చూడలేదన్నాడు.

అయితే నా తండ్రి కాలములో గింజలు చాలా పెద్దనిగాను ఎక్కువ పిండి ఇచ్చేవిగా ఉండేవని మా తండ్రి చెపుతుండేవాడు. కనుక మా తండ్రిగారిని మీరు అడగండి అన్నాడు. అప్పుడు రాజు తన సేవకులకు పంపించి ఇతని తండ్రిని పిలుచుకొని రమ్మన్నాడు. అతను నడవటానికి చంకలలో ఎటువంటి పోటీపెట్టుకోకుండా రాజు దగ్గరకు ఠీవీగా వచ్చాడు. అతనికి దృష్టిలోపము , వినికిడి లోపము లేదు. మాటలు స్పష్టంగా ఉన్నవి. రాజు తన చేతిలోని గింజను ఆ వృద్ధునికి ఇచ్చాడు. అతను ఆ గింజను పరిక్షగా తిప్పిచూసి ఇటువంటి గింజను నేను చూసి చాలా సంవత్సరాలు గడచిపోయినవి. ఆ గింజను కొంచెం కొరికి

తిని ఇది నిజంగా చాలా మంచి గింజ అన్నాడు.

ఈ గింజలు ఎక్కడ , ఎప్పుడు పండించారో చెప్పుతాత అన్నాడు రాజు. నీవెప్పుడైన ఈ గింజలు కొన్నావా? పొలంలో పండించావా ? అన్నాడు. మా రోజుల్లో ఈ విధమైన ఈ గింజలు ప్రతిచోట పండేవి. నేను యౌవనస్థునిగా ఉన్నప్పుడు మేము ఇవే ఆహారంగా తీసుకొనేవారము. వీటినే పొలంలో విత్తి పంట కూర్చేవారము.

నీవు ఈ గింజలను కొనేవాడివా ? పండించే వాడివా ? అన్నాడు రాజు. తాత రాజుని చూసి నవ్వాడు. మా రోజుల్లో ఎవరూకూడ ఆహారం అమ్మటం, కొనటం వంటి పాపము చెయ్యలేదు. డబ్బు అంటె ఏమిటో మాకు తెలియదు. ప్రతి ఒక్కరి దగ్గర వారికి సరిపోయేంత ధాన్యము ఉండేది అనాడు. అప్పుడు రాజు మీ పొలము ఎక్కడ ఉన్నది. మీరు గింజలను ఎక్కడ పండించేవారు అన్నాడు రాజు.

మా పొలములు దేవుని నేల. మేమెక్కడ దున్నితే అదే మా పొలము. భూమి ఉచితముగా దొరికేది. ఎవరూ కూడ ఈ భూమి నాది అని అనరు. కష్టించి పనిచెయ్యడమే ప్రతి మనిషికి సొంతము.

ఇంకా రెండు ప్రశ్నలకు జవాబు చెప్పు తాత అన్నాడు రాజు. ఈ భూమి ఇటువంటి గింజలను ఇవ్వకుండా ఎందుకు మానివేసింది?

రెండవ ప్రశ్న – నీ కుమారుడు చంకలో ఒక కర్ర మాత్రమే ఆధారము చేసికొని నడుస్తుంటే...నీ మనుమడు రెండు కర్రలు ఆధారంగా చేసికొని నడుస్తున్నాడు. నీవైతే ఏ ఆధారము లేకుండా ఎలా నడవగలిగావు. నీ కండ్లు మెరుస్తున్నాయి. నీ పళ్ళు దృఢంగా ఉన్నాయి. నీ మాట స్వచ్ఛముగా ఉన్నది. నీవు బాగా వినగలుగుతున్నావు. ఇది ఎలా సంభవము ? అన్నాడు.

అప్పుడు తాత – ఎందుకంటె మానవులు వారి పనులు వారే చేసికోవటం మానివేశారు. ఇతరుల కష్టం మీద బ్రతకడం అలవాటు చేసికొన్నారు.

పూర్వకాలములో మానవులందరు దేవుని చట్టప్రకారం జీవించారు. వారికున్నదే వారిది. ఇతరులనుండి ఆశించేవారు కారు అన్నాడు.

# గిన్నీస్ బుక్

నా పేరు శిరీష , మా తలిదండ్రులు మల్లెల కుమార్ ,సూసన్ కుమారి గారలు. నాకు ఒక తమ్ముడు పేరు రవిచంద్ర. నేను బి.టెక్ మూడవ సంవత్సరము చదువుతున్నాను.

మా తలిదండ్రులు దేవుని యెడల భయభక్తితో ఉంటారు. మమ్ములను కూడ ఆయన మార్గములో నడిపిస్తుంటారు అందువలన శోధన, బాధలు , ఇబ్బందుల్లో యేసయ్యకు ప్రార్థించుకోవడం అలవాటయ్యింది. కాలేజి నందు ఏర్పాటు చేసిన కంప్యూటర్ కోర్సుకి వెళ్ళాను. కాని కంప్యూటర్ అప్లికేషన్స్ ఎర్రర్ లేకుండా ఇన్‌టైమ్‌లో చేయలేక పోయాను. అయినప్పటికి నేను అధైర్యపడకుండ యేసయ్యకి ప్రార్థన చేసుకునేదానిని. బెంగుళూరులో మైక్రోసాఫ్ట్ వారు నిర్వహించిన ఏ.పి.పి. ఫెస్ట్ 2012 లో పాల్గొనే 38మంది గల మా కాలేజి సభ్యులలో నన్ను కూడ ఎంచుకుని బెంగుళూరు పంపారు.

నేను ఈ కార్యక్రమములో పాల్గొనకుండా నాకు ఎదురైన ఇబ్బందులలో మొదటిది ఏమంటె మా కాలేజి వారు ఏర్పాటు చేసిన కోర్సులో నేను ఉత్తీర్ణురాలిని కాలేదు. రెండవది బెంగుళూరు ఫెస్ట్‌లో పాల్గొనె జ్ఞానము నాకు లేదు.

అయినా దేవుడు నన్ను కరుణించి నేను అందరిలో తలగా ఉండటానికి నేను కూడ ఫెస్ట్‌లో పాల్గొనేటట్లు ఆయన చేశాడు. సెప్టెంబర్ 21 శుక్రవారం మధ్యాహ్నం 2గంటల నుండి శనివారం ఉదయం 8 గంటల వరకు 18 గంటల పాటు జరిగిన ' హెకాథాన్ విండోస్ 8 ' ఈవెంట్‌లో మేము పాల్గొని మైక్రోసాఫ్ట్ కంపెని త్వరలో విడుదల చేస్తున్న ' విండోస్ 8 ' సాఫ్ట్‌వేర్ కొరకు అప్లికేషన్స్ రూపొందించాము.

ఈ విధంగా అనేక మంది పాల్గొన్న ఈ ఈవెంట్ అరుదైన ఘటనగా 'గిన్నీస్ బుక్ ఆఫ్ ది వరల్డ్ ' లో చోటు సంపాదించింది. మాకు గిన్నీస్ బుక్ రికార్ట్ అధికార పత్రాలు కూడ ఇచ్చారు. అంతేకాక కొంత నగదు బహుమతిని ప్రోత్సాహకరంగా ఇచ్చారు.

దేవుడు చేసిన ఈ మేలుకు ఆయనకు మహిమ చెల్లిస్తున్నాను.

# సాక్ష్యము

యస్.ఎ.టి.ఆర్.ప్రసాద్, ఒంగోలు

నా పేరు సారెకొక్క ఆల్‌ఫ్రెడ్ త్యాగరాజు రాజేంద్ర ప్రసాద్. నేను క్లౌపేట , రెండవ వీధిలో నా స్వంతగృహములో జీవించుచుంటాను. నన్ను అందరు యస్.ఎ.టి.ఆర్ ప్రసాద్ అని పిలుస్తుంటారు. చాలామందికి నా పూర్తిపేరు తెలియదు. నేను సౌత్ సెంట్రల్ రైల్వేలో స్టేషన్ సూపరింటెండెంట్‌గా చేసి రిటైరైనాను. నా భార్య పుసులూరి పుష్పాంజలి గ్లోరి. ఆమె చీరాలలోని ఎయిడెడ్ స్కూల్ హెడ్‌మిస్ట్రెస్‌గా చేసి రిటైరైనారు. ఆమె రిటైరైన తరువాత ఒంగోలులోని మా స్వంత గృహానికి వచ్చాము. మాకు ముగ్గురు పిల్లలు. పెద్ద కుమారుడు సాంసన్ హైదరాబదులో ఉంటున్నాడు. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు. తరువాత పెద్దకుమార్తె శిరీష ఒమన్ దేశములో భర్త , కుమారుడితో ఉంటున్నారు. చిన్నకుమార్తె వనజ ఆమె భర్తతో అమెరికాలో ఉంటున్నారు.

ఒకరోజు ఉదయముననే మంచము మీదనుండి లేస్తూ కళ్ళు తిరిగి ముందుకు పడినాను. ముఖము వెళ్ళి గోడకు గుద్దుకున్నందున నొసటిమీద, ఎడమ ప్రక్క చెక్కిలి మీద గట్టిగా దెబ్బ తగిలి వాచినది. రక్తము కారుతుందేమోనని అద్దములో చూసుకుంటే రక్తములేదు. అదే సమయములో అనుకోకుండ ప్రభువు పంపినట్లు నా భార్య తమ్ముడి కొడుకు డా॥ పి. ప్రియమణి నన్ను చూడటానికి వచ్చి వెంటనే ఫ్రిజ్‌లో నుండి ఐస్ ముక్కలను తీసి ఒక గుడ్డలో కట్టి వాచిన దాని మీద కాపడములాగ పెట్టినాడు. సాయంత్రానికి వాపు నొప్పి తగ్గినది. ఎందుకు నేను కారణము లేకుండా పడినాను అని తెలిసికొనుటకు డాక్టరు దగ్గరకు వెళితే పరీక్షలు చేసి జబ్బు కనబడలేదు అని చెప్పినాడు. కొంచెము ఆలోచించి బహుశ మెదడుకు రక్తం అందక అలా జరిగివుండచ్చు అన్నాడు. నాకు భయము వేసింది. నేను వెంటనే హైదరాబాద్ నిమ్స్‌లో నర్సుగా పనిచేస్తున్న నా కోడలు నాగమణికి ఫోను చేసి విషయం చెప్పాను. ఆమె వాళ్ళ డాక్టర్ గారిని కలిసి విషయం చెప్తే వెంటనే ఇక్కడకు తీసుకొనిరండి పరీక్షలు చేసిన తరువాత ట్రీట్‌మెంట్ ఇస్తామన్నారు. నేను , నా భార్య వెళ్ళాము. మేము వస్తున్నట్లు ముందుగానే తెలియటం వలన మా కోడలు కార్డియాలజిస్ట్ డా॥ పట్నాయక్ దగ్గర అపాయింట్‌మెంట్ తీసికొని నన్ను చూపించి టెస్ట్‌లు చేయించింది. రిపోర్ట్స్ చూసి మందులు రాస్తానన్నాడు. రెండురోజుల తర్వాత రిపోర్ట్స్ వస్తాయి. మేము 3వ రోజు హాస్పటల్ వెళ్ళాము. మా కోడలు అన్ని రిపోర్ట్స్ తీసికొని డాక్టరు బల్లమీద ఉంచినది. డాక్టరుగారు వచ్చి రిపోర్ట్స్ చూసి అన్ని మామూలుగానే ఉన్నాయి అని చెప్పి బి.పి. చూశాడు.

నేను మాత్రం అన్ని మామూలుగా ఉంటె ఎందుకు పడిపోయాను. ఏదో సమస్య ఉన్నది అనుకొని ఆయన వద్ద నాకున్న చనువును బట్టి మీరు నాకున్న సమస్య కనుక్కొని నాకు మందులు ఇస్తేనేకాని ఒంగోలు వెళ్ళనన్నాను. ఆయన ఆలోచించి నరాలకు సంబంధించిన డాక్టరు దగ్గరకు పంపిస్తానన్నాడు. మేము సరే అన్నాము. నరాల డాక్టరు అన్ని రిపోర్ట్స్ చూసి మరికొన్ని పరీక్షలు వ్రాశాడు. ఆ రిపోర్ట్స్ కూడ 2 రోజులకు వస్తాయి. మూడవ రోజు అపాయింట్‌మెంట్ ప్రకారం మేము హాస్పటల్‌కి వెళ్ళాలి.

ఆ రోజు ఉదయాన్నే తెల్లవారుతున్నప్పుడు మా మనుమరాలు లేచి నేరుగా నా మంచము దగ్గరకు వచ్చి నాకు ముద్దు పెడుతూ తాతయ్య మంచోడు, తాతయ్య మంచోడు అని అంటున్నది. నేను ఆశ్చర్యపోయాను. వాక్యంలో చెప్పినట్లు " బాలురయొక్కయు చంటి పిల్లల యొక్కయు నోట స్తోత్రము సిద్ధింపజేసితివి " ఆ బిడ్డ చెప్పినట్లుగా అప్పటినుండి నా జీవితములో నాకు తెలిసినంతవరకు ఎక్కడ కూడ చెడును దరి చేరకుండ

**తరువాయి భాగం 28 వ పేజీలో**

# యేసుప్రభువు మా ఇంటికొచ్చారు 4

గుండాబత్తిని

**13. కాకినాడ బైబిలు కళాశాలలో ప్రవేశము :** దేవుడు తన సేవకు పిలిచిన తర్వాత – ఏదైనా బైబిల్ కళాశాలలో తర్ఫీదు పొందుదామని ఆశించాను. మహారాష్ట్రలోని యూత్‌మాల్‌లోని బైబిల్ కాలేజికి, బెంగుళూరులోని అసెంబ్లీస్ ఆఫ్ గాడ్ బైబిల్ కాలేజికి, చెన్నైలోని హిందుస్తాన్ బైబిలు కళాశాలకు దరఖాస్తు చేశాను. అందరూ రమ్మన్నారు.

మా కావలిలో కృపమ్మ అనే ఒక ప్రవక్తిని ఉండేవారు. ఆమె దగ్గర ప్రార్థన చేయించుకుందామని వెళ్ళాను. ఇంతకుముందు ఆమె నాకు గాని, నేను ఆమెకు గాని తెలియదు. సుందరము అనే పేరుగల నా స్నేహితుడు నన్ను ఆమె దగ్గరకు తీసుకొని వెళ్ళాడు. నేను నా విషయాలేమి ఆమెకు చెప్పలేదు. అమ్మగారు! నా కొరకు ప్రార్థన చేయండి అన్నాను.

ఆమె నాతో ఇలా చెప్పారు. "బాబు! నిన్ను దేవుడు తన సేవకొరకు ఏర్పరచుకున్నారు. నీవు పెద్దపెద్ద కాలేజీలకు దరఖాస్తులు పంపావు. కాని దేవుడు నిన్ను కాకినాడలోనున్న దేవుని సంఘము వారి బైబిల్ కాలేజికి వెళ్ళమంటున్నారు. అది చిన్న కాలేజి అని చూడవద్దు. నీవు అక్కడకు వెళ్ళడము దేవుని చిత్తము. అక్కడకు వెళ్ళాక అక్కడి అధికారి నీకు పార్ట్ టైమ్ జాబ్ ఇస్తారు. దాని ద్వారా నీకు ఆర్థిక సహాయము చేస్తారు. అదే నీకు ఆధారము".

కృపమ్మగారు చెప్పిన మాటలను దేవుని చిత్తముగా నేను నమ్మాను. ఎందుకంటే కృపమ్మగారు బాప్టిస్టు సంఘస్తురాలు. ఆమెకు కాకినాడ, చర్చ్ ఆఫ్ గాడ్ బైబిల్ కాలేజి, ఇవన్ని తెలియదు. కాకినాడలోని చర్చ్ ఆఫ్ గాడ్ బైబిల్ కాలేజి చిన్నదో పెద్దదో ఆమెకు తెలియదు.

కృపమ్మగారు ప్రవక్త కాకముందు పిచ్చి పట్టి తిరిగేది. ఒకసారి జారిపడి చెయ్యి విరిగింది. ఒకరాత్రి దేవుడు ఆమె చేతిని స్వస్థపరచి, పిచ్చిపోగొట్టి, ప్రవచన వరము ఇచ్చారు. ఆమెకు బాహ్య ప్రపంచము ఎక్కువగా తెలియదు.

అందుచేత నేను కృపమ్మ గారి మాటలను దేవుని మాటలుగా నమ్మి, కాకినాడలోని చర్చ్ ఆఫ్ గాడ్ బైబిలు కాలేజికి వచ్చాను.

**14. కృపమ్మగారి ప్రవచనం నెరవేర్పు :** నేను బైబిలు కాలేజికి వెళ్ళడము మా ఇంట్లో ఎవరికి ఇష్టము లేదు. అందుచేత ఎవరూ నాకు సహకరించలేదు.

మా పాస్టరుగారు కూడా పేదవాడు. నేను కాకినాడ వెళ్ళుటకు ఎక్స్‌ప్రెస్ రైలును ఎక్కించుటకు డబ్బులు లేక తిరుపతి కాకినాడ ప్యాసెంజరు రైలు ఎక్కించారు. ఆ బండి కావలికి ఉదయాన్నే ఐదున్నర గంటలకు వస్తుంది. పాస్టరు గారు టిక్కెట్టు కొని, రైలు ఎక్కించారు గాని, చేతి ఖర్చులకు ఏ విధమైన డబ్బులు ఇవ్వలేదు. ఆ బండి తెల్లవారుజామున రెండు గంటలకు కాకినాడ చేరింది. నా బట్టలు, బైబిలు కొరకు నా దగ్గర ఒక ట్రంక్ పెట్టె ఉంది. రిక్షాలో బైబిలు కాలేజికి వెళ్ళడానికి కూడా నా దగ్గర డబ్బులు లేవు. ట్రంక్ పెట్టె తలమీద పెట్టుకొని బైబిలు కాలేజికి వెళ్ళాను. రైలు ఎక్కినది మొదలు మరుసటి రోజు ఉదయం వరకు ఆహారము లేదు.

మా బైబిలు కాలేజి డైరెక్టరు గారి పేరు రెవ. స్టీవెన్ గారు, ఒకరోజు ఆయన నన్ను పిలిచి నాకు కొన్ని ఇంగ్లీషు నోట్స్ ఉన్నాయి. వాటిని సాయంత్రము వేళలలో తెలుగులోనికి అనువాదము చేసిపెట్టమన్నారు. దాంతో కృపమ్మగారి ప్రవచనము అక్షరాలా నెరవేరింది. మా డైరెక్టరు గారికి, నాకు మధ్యనున్న సంబంధం దైవదర్శన బంధం కాబట్టి ఆయన ప్రభువునందు నిద్రించేవరకు (3-7-1999) నన్ను కంటికి రెప్పలా చూచారు.

బైబిలు కాలేజిలో మూడు సంవత్సరాలు చదువుకొని, అక్కడే ఒక సంవత్సరము టీచర్‌గా పనిచేసి కొంతకాలము ఉయ్యూరులోను, కొంతకాలము తునిలోను ఉన్నాను. 1975 జనవరి నుండి విశాఖపట్నంలో సేవ చేస్తున్నాను.

ఈ మధ్యలో చాలా అనుభవాలు పొందాను. దేవుడు గొప్ప అద్భుతాలు చేసారు. ఈ పుస్తకాన్ని ఇంకా పెంచరాదని అవన్నీ వ్రాయడం లేదు.

4-7-1969 ఉదయం కావలిని విడిచిపెట్టాను. 29-12-1971న పెళ్ళి చేసుకున్నాను. నాకు ఒక కొడుకు, ఒక కూతురు. ఇద్దరూ సేవలోనే ఉన్నారు. 3-10-1998న నా భార్య ప్రభువునందు నిద్రించినది.

**15. దేవుడు నన్ను రచయితగా చేసిన విధానం**

నేను 1975 నుండి విశాఖపట్టణములో సేవ చేస్తున్నాను. ఒకరోజు నాకొక జిజ్ఞాస కలిగింది. అందుచేత దేవుడిని ఇలా ప్రార్థించాను.

1. అయ్యా! మా ఊర్లో మూడు కుటుంబాలు ఒకేసారి నిన్ను నమ్ముకొనగా రెండు కుటుంబాలు వెనక్కు పోయారు. మా నాన్నగారు వారికన్నా, ఇంకెవరికన్నా మొనగాడు కాదు. విద్యావంతుడు కాదు, వేదాంతీ కాదు. నీలో నిలబడాలనే పట్టుదల ఆయనకు ఎందుకిచ్చావు?

2. మా అన్న చనిపోతే, నీవు స్వయంగా మా ఇంటికి వచ్చి బ్రతికించావు. నీవు స్వయంగా మా ఇంటికి రావడానికి మేము తగినవారము కాదుగదా! మా ఇంటికి ఎందుకు వచ్చావు. మా అన్నను ఎందుకు బ్రతికించావు?

3. మా కుటుంబము నుంచి నీవు ఏమి ఆశిస్తున్నావు? మేము నీ కొరకు ఏమి చేయాలని కోరుతున్నావు?

4. నీవు అంజూరపు చెట్టు దగ్గరకు వెళ్ళి కాయలు కావాలని ఆశించావు. నీ శిష్యుల దగ్గరకు వచ్చి పిల్లలారా! తినుటకు ఏమైనా ఉన్నదా? అని అడిగావు. అలాంటప్పుడు మాకింత ప్రత్యేకత ఇచ్చావు కదా! మా నుండి ఏమి ఆశిస్తున్నావు? నీకొరకు మేము ఏమి చేయాలని కోరుచున్నావు?

5. మా తల్లిదండ్రులు చనిపోయారు. మా అన్న చేయగలిగి నంత చేశారు. మా అక్కలు సాధారణ గృహిణులు. వారు ఏమీ చేయలేరు. నేనున్నానంటే నాకు చదువు, జ్ఞానము, తక్కువ. దేవుని సేవకుడనే పేరుతో చలామణి అవుతున్నాను గాని సేవాభారము కంటే జీవనభారమే ఎక్కువుంది. నేను నీ కొరకు ఏమి చేయగలను? నాకు పెద్ద తలాంతులు ఏమీ లేవు.

6. కుడిచేతిలో బైబిలు, ఎడమ చేతిలో పొట్ట చేతబట్టుకొని నీ పేరు చెప్పుకొని ఈ జీవన సమరములో సతమత మవుతున్నాను. ఈ పనికిమాలిన దేవదానం ఇంతకంటే ఏమీ చేయలేడని నీకూ తెలుసు. నాకూ తెలుసు.

7. నా భక్తి, నా బ్రతుకు ఇంతేనా? దేవుని సేవంటే ఇదేనా? ఈ మాత్రం సేవకులు లేరనే మా ఇంటికొచ్చావా?

8. నేను చేసే సేవ, నేను జీవించే భక్తిజీవితం నాకు తృప్తికరంగా లేదు. ఈ పాస్టరు పనితోపాటు - ఏదైనా బెటర్ అసైన్‌మెంట్ ఈయకూడదా అని అడిగాను. అప్పటినుండి నాకు బుక్స్ వ్రాసే మలుపునిచ్చారు.

## 26వ పేజి తరువాయి భాగం

ప్రార్థించుచు దేవునికి స్తుతివాక్యములే పలికేటట్లుగా గుర్తు చేసుకుంటున్నాను.ఆ బిడ్డ నాకు మంచి హెచ్చరిక ఇచ్చింది. మంచిగా అంటె నీతిగా అని అర్ధము. అనగా యేసు ప్రభువును కలిగి ఉండటమే నీతి. ఆబిడ్డ ద్వారా దేవుడు నాకు ఒక మంచి హెచ్చరికనిచ్చాడు. నా జీవితములోని లోటుపోట్లను సరిచేసుకొనే మంచి అవకాశమును ఆ బిడ్డ ద్వారానే ప్రభువిచ్చాడు.

డబ్బు, డాక్టర్లు, చికిత్స ఇవి ఏవి నాకు మేలు చేయలేకపోయినాగాని దేవుని గురించిన ఆలోచనలు నాలో నూతన జీవాన్ని అనుగ్రహించినవి. నాకు నైతికంగా చాలా గొప్పమేలు చేసినవి. దేవుని వాక్యం మనలను బ్రతికిస్తుంది. సామెతలు 23:4, 12:27, 10:22, 11:28, కీర్తనలు 37:35,36.

హాస్పటల్ నుండి ఒంగోలు వచ్చిన తరువాత దేవుడు నాకు చూపించిన వాక్యములను పాఠకుల కొరకు పొందుపరచాను. ఈ మాటలు నాకెంతో ఆదరణ, ఓదార్పు, ధైర్యము కలుగజేసినవి. దీని వలన నేను తెలుసుకొనినది ఏమంటె - మన దేవుడు చాలా గొప్ప దేవుడు. అసాధారణ క్రియలను చేయడమంటే ఆయనకు చాలా ఇష్టము. దాని కొరకు మనము యోగ్యతను సంపాదినిచుకొనవలెను. అదే పరిశుద్ధత అనే యోగ్యత.

పరిశుద్ధత లేకుండా ఎవడును ప్రభువును చూడలేడు.

# సువార్తలలోని యేసు కథ



యేసు సమాధానము చెబుతు "నేను కూడా మిమ్మల్ని ఒక ప్రశ్న అడుగుతాను. మీరు దానికి సమాధానము చెబితే నేను ఇది ఎవరిచ్చిన అధికారంతో చేస్తున్నానో చెబుతాను" అన్నాడు. వాళ్ళు తలలూపినట్లు చూచి – "యోహానును బాప్తీస్మమివ్వమని ఎవరు పంపారు? దేవుడా? మానవుడా?" అన్నాడు.

వాళ్ళు కాని దేవుడు అని సమాధానమిస్తే మరి మీరెందుకు ఆయనను నమ్మలేదు? అంటాడు. మానవుడు అని చెబితే అక్కడున్న జనసమూహమంతా ఒప్పుకోరు. వాళ్ళకు కోపం వస్తుంది. ప్రజలంతా యోహానును ప్రవక్త అని నమ్ముతున్నారు. వాళ్ళు ఏమైనా చెయ్యగలరు అని ఆలోచించుకొని మాకు తెలియదు అని జవాబిచ్చారు.

"నేను కూడా ఎవరిచ్చిన అధికారంతో ఇవి చేస్తున్నానో చెప్పను" అన్నాడు.

మరలా ప్రభువు వాళ్ళని చూసి – "ఆలోచించండి సమాధానం చెప్పండి" అన్నాడు.

'ఒక తండ్రికి ఇద్దరు కుమారులున్నారు. మొదటికుమారునితో నాయనా! నువ్వెళ్ళి ద్రాక్షతోటలో పనిచెయ్యి!' అన్నాడు.

అప్పుడు ఆ కుమారుడు 'నాకిష్టంలేదు' అని జవాబిచ్చాడు. తర్వాత మనసు మార్చుకుని తోటలో పనిచెయ్యడానికి వెళ్ళాడు.

తండ్రి రెండవకుమారుని దగ్గరకు వెళ్ళి అదే విషయం చెప్పాడు. అతడు 'వెళ్తానండి' అని చెప్పి తోటలో పనిచెయ్యడానికి వెళ్ళలేదు.

ఆ ఇద్దరిలో తండ్రి మాటను ఎవరు పాటించారు?" అన్నాడు. "మొదటివాడే!" అన్నారు జవాబుగా.

ఇక్కడ యోహాను – ధర్మశాస్త్రానుసారంగా బోధించడం ప్రారంభించాడు. ధర్మశాస్త్రపరంగా ఉపవాసాలు చేశాడు. శిష్యులతో అలా చేయించాడు. అప్పుడు శాస్త్రులు, పరిసయ్యులు యోహానును ఒప్పుకున్నారు. కాని మారుమనస్సుకు తగిన ఫలములు ఫలించండి, మారుమనస్సు నిమిత్తము బాప్తీస్మము తీసుకోండి అని చెప్తే, వారికి అహం అడ్డువచ్చింది.

యేసు వారితో నేను మెస్సయ్యను కనుక నాకు ఎవరు అధికారం ఇవ్వనవసరంలేదని చెప్పవచ్చును. ఈ మాట యోహానే వారికి చెప్పాడు. నా వెనుక వచ్చుచున్నవాడు మీకు పరిశుద్ధాత్మతో బాప్తీస్మము ఇస్తాను అని చెప్పాడు. వాళ్ళు యోహానును ఒప్పుకుంటే యేసును ఒప్పుకోవలసిందే!

మొదట్లో యోహాను బోధలను, యోహాను యొక్క జీవితాన్ని ఓ వెలుగుగా భావించారు. అయినను యోహానుచేత బాప్తీస్మము పొంద నిరాకరించారు. తద్వారా వారు దేవుడు తమకోసం సంకల్పించిన దాన్ని నిరాకరించారు. వీరు మొదటి కుమారుని పోలినవారు.

అయితే యోహాను బోధలు విని ప్రజలు చివరికి పన్నులు వసూలు చేసేవారు కూడా యోహాను చేత బాప్తీస్మము పొందారు. తద్వారా దేవుని సంకల్పాన్ని నెరవేర్చారు.

యోహాను విషయంలో పరిసయ్యులు, శాస్త్రులు, యాజకుల యొక్క ధోరణి ఏమిటో ఇద్దరు కుమారుల ఉపమానము ద్వారా చెప్పిన తర్వాత ద్రాక్షతోట కౌలుకు తీసుకున్న రైతుల ఉదంతము చెప్పారు. యూదా జనాంగము యేసు సువార్తను ఏవిధంగా నిర్లక్ష్యము చేసి త్రోసిపుచ్చారో, దాని పర్యవసానం ఏమిటో చెప్పే ఉపమానము :–

ఒక ఆసామి ఉండేవాడు. ద్రాక్షతోటను నాటి దానిచుట్టూ గోడను కట్టించాడు. ద్రాక్షారసం తీయడానికి గానుగ వేయించాడు. తర్వాత కొంతమంది రైతులకు కౌలుకు ఇచ్చి ప్రయాణమైపోయాడు.

పంటకాలమైనప్పుడు ఆ తోట తాలూకు తనకు రావలసిన భాగము తీసుకొని రమ్మని కొందరు పనివారిని పంపించాడు. ఆ రైతులు పనివారిలో ఒకరిని కొట్టి మరొకరిని చంపారు. మూడవవాడ్ని రాళ్ళతో కొట్టి

చంపారు. ఆ ఆసామి ఇంతకుముందు పంపిన వారికంటే ఎక్కువమంది సేవకుల్ని ఆ రైతుల వద్దకు పంపాడు. ఆ రైతులు అందరిని అలానే చేశారు. అప్పుడు ఆ ఆసామి నా కుమారుడిని అయితే ఆ రైతులు గౌరవిస్తారని తన కుమారుని రైతుల వద్దకు పంపించాడు.

అప్పుడు ఆ రైతులు ఆ కుమారుని చూసి 'ఇతను వంశోద్ధారకుడు. రండి అతని చంపేసి అతని ఆస్థిని తీసుకుందాము' అని మాట్లాడుకొని ఆ తర్వాత ఆ కుమారుడ్ని పట్టుకొని చంపి ద్రాక్షతోట అవతల పడేశారు. ఇపుడు ఆ ఆసామి ఏమి చేస్తాడు?" అని తన ఎదురుగా ఉన్న యూదా అధికారులను అడిగాడు.

"ఆ ఆసామి ఆ దుర్మార్గపు రైతుల్ని ఘోరంగా చంపి, పంటకాలం లో తనకు కౌలు సరిగ్గా కట్టేవారికి ఆ తోటను కౌలుకు ఇస్తాడు" అని చెప్పారు.

ఈ ఉపమానము యెషయాగ్రంధము ఐదవ అధ్యాయములోని ద్రాక్షతోట విషయం స్ఫురణకు తెస్తుంది. దేవుని వాగ్ధానముతో ఇతరుల కివ్వబడిన ఆత్మీయ శారీరకమైన విశేష వసతులు దేవుడు ఇచ్చాడు. ఆ హక్కులను వారు అనుభవిస్తూనే దేవుని మరిచారు. హేబేలు మొదలు బరకియ కుమారుడైన జకర్యా వరకు ఎందరో ప్రవక్తలను వారి యొద్దకు పంపారు.

మరలా వారితో లేఖనాల్లో "ఈ విషయాన్ని ఎన్నడు చదువలేదా? ఇల్లు కట్టువారు తృణీకరించిన రాయి ముఖ్యమైన రాయి అయింది. ఇది ప్రభువు చేశాడు. ఆ రాయి మనకండ్లకు ఆశ్చర్యంగా కనబడుతుంది" అన్నాడు.

సొలోమోను మహారాజు దేవాలయాన్ని కట్టించేటప్పుడు ఒక గొప్పరాయిని దూరములో ఉన్న త్రవ్వకాలలోనుండి తీసుకొని వచ్చారు. అయితే పద్ధతికి విరుద్ధంగా అది త్రవ్వినచోటనే చెక్కబడి ఆలయ నిర్మాణ స్థలముకు రావలసివుంది. ఎందుకంటే మందిరము కట్టు సమయంలో అదిముందుగా సిద్ధపరచి తెచ్చిన రాళ్ళతో కట్టబడెను. మందిరము కట్టు స్థలమునకు సుత్తె, గొడ్డలి మొదలగు ఇనుపపనిముట్ల ధ్వని ఎంతమాత్రము వినపడలేదు. అందువలన వారు తెచ్చిన ఆ పెద్దరాయిని పనికి రాదని ప్రక్కన పడేశారు. కొంత కట్టుబడి అయిన తర్వాత ఒక ముఖ్యమైన మూలరాయి కావలసి వచ్చింది. కెద్రోను వాగువైపుకు చూచే రెండు గోడలను కలిపే విధంగా ఒక మూలరాయి కావలసివచ్చింది. అందుకొరకు తెప్పించిన రాయి కనబడలేదు. అప్పుడు ఒకప్పుడు తృణీకరించి, ప్రక్కన పడేయబడి ఎండకు ఎండి వానకు తడిసిన ఆ గొప్పరాయిని తీసుకొని వచ్చి కట్టుబడిలో పెట్టారు. ఎంతో సంతోషించారు. ఈ విషయమంతా ఆనాటి యాజకులు, అధికారులు చెప్పుకున్నారు. తర్వాత అది సామెతగా అయింది.

"దేవుడు తమ రాజ్యాన్ని మీ యొద్దనుండి తీసుకొని తగినవిధంగా ప్రవర్తించే వాళ్ళకు ఇస్తారు. యూదా జనాంగము యేసును తిరస్కరిస్తే దేవుడు ఆ రాతిని మూలకు తలరాయిని చేసి తన భవిష్యత్తు రాజ్యములో గొప్పగా చేస్తాడు" అని చెప్పాడు. ఇదంతా విన్న పరిసయ్యులు, శాస్త్రులు తమ గురించే ఈ ఉపమానము చెప్పాడని వాళ్ళు ఆయనను బంధించడానికి మార్గము వెదికారు. కాని ప్రజలను చూసి భయపడ్డారు.

✦ ✦ ✦

పరిసయ్యులు, శాస్త్రులు వారి శిష్యబృందము వెళ్ళిపోయిన తరువాత యేసు తన చుట్టు నిలుచున్న జనసమూహముతోను, శిష్యులతోను మరొక ఉపమానము చెప్పాడు.

ఒక రాజు తన కుమారునికి వివాహము నిశ్చయించి వివాహ భోజనమునకు ప్రత్యేకమైన జనులను పిలిచాడు. విందు సిద్ధమైనప్పుడు తన పనివారిని పంపించి విందు సిద్ధమైయున్నది రావలసినదిగా ఆహ్వానించాడు. కాని వారు రానొల్లకపోయిరి. ఈ విందును – ప్రకటన 19:9తో పోల్చవచ్చును. గొఱ్ఱెపిల్ల పెండ్లి విందుకు పిలువబడినవారు ధన్యులని వ్రాయము. ఈ విందు పిలుపు పాతనిబంధనలోని ప్రవక్తలతో మొదలై బాప్తీస్మమిచ్చు యోహాను వరకు జరిగింది. యోహాను పరలోక రాజ్యము సమీపించి యున్నదని పిలుపునిచ్చాడు.

# North East West South వార్తలు

## కర్ణాటకలో క్రైస్తవులపై దాడి

**బళ్ళారి, కర్ణాటక :** కర్ణాటక రాష్ట్రంలోని బళ్ళారి జిల్లా హడగలి తాలూకా వ్యాసముల్లాపుర తండాలో ఓ క్రైస్తవ కుటుంబంపై క్రైస్తవ వ్యతిరేక హైందవ మత తీవ్రవాదులు దాడిచేశారు.

దుండగులు దండోరా వేస్తూ చర్చికి వెళ్ళి విశ్వాసులను అడ్డగిస్తూ, వెళ్ళే దారులన్నిటిని మూసివేశారు. దేవేంద్ర నాయక్, అతని కుటుంబము యేసు ప్రభువుని నమ్ముకుందని దాని విషయమై పంచాయితీలో తీర్పు ఉంటుందని ప్రకటించారు. అదే రోజు దేవేంద్రనాయక్ ఏరియా పోలీస్ అధికారి గిరీష్ నాయక్‌కు ఫిర్యాదు చేసినా అతను పట్టించుకోలేదు. ఆ మరుసటిరోజు ఉమేష్ నాయక్ ఆధ్వర్యంలో యాభై మంది దుండగులు దేవేంద్ర నాయక్ ఇంటిపై దాడిచేసి అతని తల్లిదండ్రులను, సహోదరిని కొట్టుకుంటూ సేవాలాల్ ఆలయం దగ్గరకు బలవంతంగా తీసుకొని వచ్చారు. స్థానిక క్రైస్తవ నాయకులు ఈ విషయమై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా దాడిచేసిన దుండగులు దేవేంద్ర నాయక్ బలవంతపు మతమార్పిడి చేస్తున్నారని ఆరోపించారు. క్రైస్తవుల రక్షణ కొరకై ఒక కానిస్టేబుల్‌ని నియమించారు. హడగలి తాలూకాలో సుమారు 450 మంది విశ్వాసులు 6 సంఘాలు ఉన్నవి.

## ఆంధ్రప్రదేశ్‌లో క్రైస్తవులపై దాడి

**హైదరాబాద్, ఆగష్టు 12 :** ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్ శివారు ప్రాంతమైన యల్.బి.నగర్‌లోని ఇమ్మానుయేల్ మందిరంపై స్థానిక హైందవ దుండగులు దాడిచేసి ప్రార్ధనలకు ఆటంకం కలిగించారు.

యల్.బి.నగర్‌లో నివాసముంటున్న పాస్టర్. యేసుపాదం ఇమ్మానుయేలు మందిరం అనే చర్చిని సుమారు పది సంవత్సరాలనుండి నడిపిస్తున్నాడు. గత రెండు సంవత్సరాల నుండి నూతనంగా నిర్మించిన భవనంలో ప్రార్ధనలు జరిపిస్తున్నారు. 6వ తారీఖున మందిరం దగ్గరలో నివశించే తిరుపతయ్య అనే అతను స్థానికంగా ఉండే క్రైస్తవ వ్యతిరేకతలను పోగుచేసి ప్రార్ధన మందిరంపై దాడిచేసి ప్రార్ధనలకు ఆటంకం కలిగించారు. ఆ తరువాత పోలీస్ స్టేషన్‌లో పాస్టర్‌పై ఫిర్యాదు చేశారు. పోలీసులు మరియు స్థానిక పాస్టర్స్ యూనియన్ నాయకులు స్థానికులతో పాస్టర్‌తో ఆగష్టు 25న ఒక సమావేశం నిర్వహించి పరిష్కరించుకోవాలని నిర్ణయించినట్లు తెలియవచ్చింది.

## నల్గొండలో పాస్టర్‌పై దాడి

**నల్గొండ, ఆగష్టు 7 :** ఫ్లోరైడ్ భూతంతో విలవిలలాడుతున్న నల్గొండలో ఈ సంఘటన జరిగింది. పాస్టర్ పి. ఆంజనేయులు అతని కుటుంబసభ్యులు, నల్గొండ జిల్లా రాజాపేటలో సుమారు 350-400 మంది ఉన్న గుంపు చేతిలో దాడికి గురయ్యారు. వివరాలు పరిశీలిస్తే మోత్కూరు మండలం, చౌడ్ల రామవరం గ్రామంలో ప్రేయర్ పవర్ చర్చ్ అనే చర్చిని పాస్టర్ పి. ఆంజనేయులు నడిపిస్తున్నారు. పాస్టర్‌గారు కుటుంబంతో కలిసి కారులో బొందుగుల గ్రామం నుండి హైదరాబాద్ వెళ్తుండగా దారిలో అపరిచిత వ్యక్తి సహాయం అర్ధించగా వారు కారులో ఎక్కించుకున్నారు. అప్పటికే పాస్టర్‌గారి కుటుంబం కారులో క్రైస్తవ భక్తిగీతాలు వింటుండగా ఇది నచ్చని ఆ అపరిచితుడు వారికి అనుమానం రాకుండా రాజాపేటలోని హైందవ మత తీవ్రవాదులకు ఫోన్లు చేసినట్లు తెలిసింది. కారు రాజాపేటకు చేరగానే 350-400 మంది కారుపై దాడిచేసి అద్దాలు పగులగొట్టారు. పాటల ప్లేయర్‌ను పగులగొట్టారు. మిగిలిన వివరాలు తెలియవలసింది.